

18 వ వసంతంలోకి

సూర్య దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





శుక్రవారం 13 సెప్టెంబర్ 2024 పేజీలు 13


## రేవంత్ రెడ్డీ కేసీఆర్‌లు నాకు వందరోజులు

# భారతీయుడి పాత్ర ఇవ్వండి!!

- జీవితంలో పదవులు అడగను!!
- ఇలాంటి చీడపురుగులని ఏరిపారేస్తా!!
- సమాజాన్ని శుద్ధి చేస్తా!!
- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సీఎం రేవంత్ రెడ్డీ, కేసీఆర్ లు తనకు వందరోజులు భారతీయుడి పాత్ర ఇస్తే కౌశిక్ రెడ్డి లాంటి చీడపురుగులని ఏరిపారేస్తానని ,సమాజాన్ని శుద్ధి చేస్తానని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. కౌశిక్ రెడ్డి ఒక బ్రోకర్,ఆడపిల్లలను అవమానిస్తావానన్ను అనే నైతిక హక్కు కౌశిక్రెడ్డి లాంటి కోవర్టులకు తన గురించి మాట్లాడే అర్హత లేదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. .బుధవారం నాడు హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెకపూడి ఇంటికి వెళ్తానని, గాంధీ ఇంటికి వచ్చి బీఆర్ఎస్ కండువా కప్పుతానంటూ కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు అరికెపూడి గాంధీ ఘాటుగా స్పందించారు. ఒకవేళ కౌశిక్ రెడ్డి కనుక 11 గంటలకు తన ఇంటికి రాకపోతే తానే 12 గంటలకు ఆయన ఇంటికి వెళ్తానన్నారు .దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఇంటి వద్ద భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.కొండాపూర్లోని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని

మిగతా 2లో





స్టాండింగ్ కమిటీలో

## 14 అంశాలకు ఆమోదం

### నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): నగర మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి అధ్యక్షతన గురువారం 5వ స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగింది. కమిటీ సమావేశంలో 14 అంశాలకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ ఆమ్రపాలి కాట, స్టాండింగ్ కమిటీ సభ్యులు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, ఫాహెద్ బిన్ అబ్దుల్ సమద్, మహమ్మద్ ఖాదీర్, పొడవు అర్చన, మహమ్మద్ నజీర్ ఉద్దీన్, రఫత్ సుల్తానా, గౌస్ ఉద్దీన్ మహమ్మద్, మన్నె కవితా రెడ్డి, మహమ్మద్ రషీద్ ఫరాజుద్దీన్, ఉప్పలపాటి శ్రీకాంత్, సబీహా బేగం, ఆవుల రవీందర్ రెడ్డి, చింతల విజయ్ శాంతి, కంది శైలజ, సెక్రటరీ సత్యనారాయణ, అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, చంద్రకాంత్ రెడ్డి, యాదగిరి రావు, పంకజ, మంగతాయారు, సిసిపి శ్రీనివాస్, చీఫ్ ఎంటమాలజీ డా.రాంబాబు, చీఫ్ వెటర్నరి డాక్టర్ అబ్దుల్ వకీల్, అకౌంట్స్ ఎగ్జామినర్ వేంకటేశ్వర రెడ్డి, జోనల్ కమిషనర్లు అపూర్వ చౌహాన్, హేమంత్ కేశవ్ పాటిల్, రవి కిరణ్, ఉపేందర్ రెడ్డి, వెంకన్న, ప్రాజెక్టు సి ఈ దేవానంద్, హౌసింగ్ సి.ఈ అనిల్ రాజ్,

మిగతా 2లో




## పండుగల ఏర్పాట్లపై నగర పోలీస్ అధికారులతో సమావేశం

### నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు వినాయక నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ పండుగల రాకను పురస్కరించుకుని జంట నగ రంలో జరిగే కార్యక్రమాలకు చేపట్టవల్సిన తగిన ఏర్పాట్ల గురించి గురువారం బంజారహిల్స్ రోడ్ నెం.13లోగల నగర పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా వివిధ జోన్ల పోలీస్ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మొదట సౌత్ జోన్ ఈస్ట్ జోన్ డి.సి.పి.లతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు జోన్లలో నివసించే విభిన్న ,మిశ్రమ జనాభాకారణంగా అత్యంత సున్నీతమైన ప్రాంతాలని,ఈ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలుగకుండా సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలన్నారు. సున్నీతమైన ప్రాంతాల్లో అధికారులు ధైర్యంగా, స్వేచ్ఛగా పనిచేయాలని, కమ్యూనల్ రౌడీలపై,ఇతర సంఘ విద్రోహ శక్తులప పూర్తి నిఘా ఉంచాలని,ఏవరైనా మతసామ రస్యానికి ఏమాత్రం కలిగించే వారిని కౌన్సిలింగ్‌చేసి,వారిని బైండోవర్ చేయాలని ఆయన ఆదేశించారు. సిబ్బంది,ప్రేరణతో,తమకు అప్పగించిన విధులను పోలీసులు తు.చ. తప్పకుండా నిర్వహించాలని,తమకు అప్పగించిన విధులను గుండె ధైర్యంతో దృఢంగా ఉండి,ఏలాంటి పరిస్థితులు ఏదురైన ఏమాత్రం భయపడకుండా అన్నిటికి ఏదుర్కొనేందుకు

మిగతా 2లో



# స్టాండింగ్ కమిటీలో 14 అంశాలకు ఆమోదం

**మొదటి పేజి తరువాయి :**ఖైరతాబాద్ జోన్ ఎస్.ఈ రత్నాకర్, ఇంజనీరింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... సి.ఎస్.ఆర్ పద్ధతిలో చెరువుల అభివృాఎద్ధికి, చెరువుల లో దోమల నివారణకు డ్రోన్ ల ద్వారా స్ప్రే చేసేందుకు ముందుకు వచ్చే వారిని గుర్తించాలని మేయర్ అధికారులకు సూచించారు.

**స్టాండింగ్ కమిటీలో ఆమోదించిన అంశాలు...** కేబీఆర్ పార్కు ఎంట్రీ వన్ గేట్ వద్ద మల్టీలెవల్ స్మార్ట్ కార్ అండ్ మోటార్ సైకిల్ పార్కింగ్ అభివృాఎద్ధి, నిర్వహణ కోసం 10 సంవత్సరాలకు హైఎస్ట్ బిడ్డర్ అయిన నవనిర్మాణ్ అసోసియేషన్ సంస్థకు లెటర్ ఆఫ్ అవార్డు ఇచ్చుటకు సంబంధించి రాటిఫికేషన్ కొరకు కమిషనర్ జిహెచ్ఎంసికి రికమండ్ చేస్తూ కమిటీ ఆమోదం. జిహెచ్ఎంసి లో పనిచేస్తున్న 90 మంది కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు/ కమ్యూనిటీ ఆర్గనైజర్ల పే స్కేల్ ను ప్రభుత్వ ఉత్తర్వు 827 ్రా () తేదీ 08-10-23 ప్రకారంగా మేరకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ రూ.24,280 - 72,850 కు పెంచుతూ అట్టి మొత్తాన్ని 01-04-2023 నుండి వర్తింపు ప్రతిపాదనలు కమిటీ ఆమోదించింది. బండ్లగూడ జంక్షన్ నుండి ఎర్రకుంట జంక్షన్ వరకు 100 అడుగుల రహదారి విస్తరణ అభివృాఎద్ధికి ఎస్.ఆర్.డి.పి క్రింద 20 కోట్ల వ్యయంతో చేపట్టే రోడ్డు కి 44 ఆస్తుల సేకరణ కొరకు అడ్మినిస్ట్రేటివ్ మంజూరు, రాటిఫికేషన్ సిఫారసుకు కమిటీ ఆమోదం. షేక్ పేట్ మండలం వార్డు నం . 10 బంజారాహిల్స్ రోడ్ నెం 14లో యాక్సెస్ రోడ్డు కేటాయింపుకు హైకోర్టు ఆదేశాల మేరకు డా.టి.సురేఖ, శ్రీమతి ఎ.విజయలక్ష్మి లకు చెందిన ప్లాట్లకు 70.04 చదరపు గజాల స్థలానికి మార్కెట్ విలువ చదరపు గజానికి ఒక లక్ష రూపాయల చొప్పున చెల్లింపు పై ఎన్.ఓ.సి జారీ చేయడానికి కమిటీ ఆమోదం. ★ శేరిలింగంపల్లి మండలం హఫీజ్ పేట్ లోని కైదమ్మ కుంటను సి.ఎస్.ఆర్ కింద వునరుద్ధరించుటకు మల్లిగావద్ ఫౌండేషన్ వారితో ఆరు నెలల కాలానికి జిహెచ్ఎంసి కమిషనర్ ఎం.ఓ.యు చేయుటకు కమిటీ ఆమోదం. సికింద్రాబాద్ - సీతాఫల్ మండి రైల్వే స్టేషన్ల మధ్య బాక్స్ పుషింగ్ పద్ధతిలో కొత్త వంతెన నిర్మాణానికి రూ. 19,74,13,837/- లకు పరిపాలన అనుమతి, ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ కమిటీ ఆమోదం. లోతుకుంట రైల్వే బ్రిడ్జి నుండి అల్వాల్ ఆర్.ఓ.బి వరకు తెలుగు తల్లి విగ్రహం వద్ద జీహెచ్ఎంసీ పరిధి వరకు 60 మీటర్ల ప్రతిపాదిత రోడ్డు వెడల్పు నకు ప్రభావితమయ్యే 107 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం. శేరిలింగంపల్లి మండలం మజీద్ బండ కుడి కుంట నాలాకు రూ. 3.96 కోట్ల అంచనా వ్యయంతో స్టామ్ వాటర్ ఆర్.సి.సి బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి పరిపాలన అనుమతి, షార్ట్ టెండర్ పిలువడానికి కమిటీ ఆమోదం. శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్ లో కె ఎస్ ఆర్ లేఅవుట్ వద్ద సి.ఎస్.ఆర్ కింద 43,600 చదరపు అడుగులలో అర్బన్ ఫారెస్ట్ అభివృాఎద్ధి చేయుటకు మేసర్స్ తువక్కం వెల్ఫేర్ అసోసియేషన్ వారితో మూడు సంవత్సరాల కాలానికి జోనల్ కమిషనర్ ఎం.ఓ.యు చేసుకొనుటకు కమిటీ ఆమోదం. శేరిలింగంపల్లి జోన్ లో సి.ఎస్.ఆర్ కింద వివిధ పార్కులలో ప్రతిపాదిత ఐదు లొకేషన్లలో ఇంజక్షన్ బోర్ వెల్ రీఛార్జ్ నిర్మాణాలు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టుటకు మేసర్స్ వాటర్ ఏయిడ్ ఆర్గనైజేషన్ తో జోనల్ కమిషనర్ ఎం.ఓ.యు. చేసుకొనుటకు కమిటీ ఆమోదం. ★ బంజారాహిల్స్, ఎన్.బి.టీ. నగర్ లో ఏ.సి.బి కార్యాలయం వెనుక వైపు రూ.3.85 కోట్ల అంచనా వ్యయంతో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టుటకు పరిపాలన అనుమతికి ఆమోదం. ★ శేరిలింగంపల్లి మండలం, గోపన్ పల్లి గ్రామంలో 500 గజాల స్థలంలో పెంపుడు జంతువుల స్మశాన వాటిక నిర్మాణం, మూడు సంవత్సరాల పాటు నిర్వహణను తమ సొంత నిధులతో చేపట్టుటకు మేసర్స్ రాగ ఫౌండేషన్ వారితో జోనల్ కమిషనర్ ఒప్పందం చేసుకొనుటకు కమిటీ ఆమోదం. జూన్, 2024 నుండి జులై 2024 వరకు జిహెచ్ఎంసి కి సంబంధించిన ఆదాయ, వ్యయాలకు కమిటీ ఆమోదం. వివిధ వాట్స్ లలో 15,500 కొత్త ఎల్.ఇ.డి స్ట్రీట్ లైట్లు కొనుగోలు చేయుటకు రూ. 2,98,72,000/- లకు పరిపాలన అనుమతి, షార్ట్ టెండర్లను పిలవడానికి కమిటీ ఆమోదం.

## రేవంత్ రెడ్డీ కేసీఆర్‌లు నాకు వందరోజులు

# భారతీయుడి పాత్ర ఇవ్వండి!!

**మొదటి పేజి తరువాయి :**పోలీసులు గృాఎహ నిర్బంధం చేశారు. ఆయన నివాసం నుంచి బయటకు రాకుండా పోలీసులు బందోబస్తూ ఏర్పాటు చేశారు.

**కౌశిక్ రెడ్డి పెద్ద బ్రోకర్.. ఒక కోవర్ట్. ..దొంగ...** కౌశిక్ రెడ్డి పెద్ద బ్రోకర్.. ఒక కోవర్ట్. కౌశిక్ రెడ్డి దొంగ అని ఎన్నికల్లో గెలిపించకపోతే చనిపోతానని భయపెట్టి ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్రెడ్డి లాంటి బ్రోకర్లకు తన గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.ఒకవేళ కౌశిక్ రెడ్డి కనుక 11 గంటలకు తన ఇంటికి రాకపోతే తానే 12 గంటలకు ఆయన ఇంటికి వెళ్తానన్నారు. తాను బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచాననే విషయం అందరికీ తెలుసు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు తనను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు.. తనకు కేసీఆర్తో ఎలాంటి విభేదాలు లేవన్నారు. కేసీఆర్ తనకు ప్రాధాన్యతను ఇచ్చారని, ఆయనను ఎప్పటికీ గౌరవిస్తామన్నారు. కానీ పార్టీలో కొంతమంది బ్రోకర్లు ఉన్నారని మండిపడ్డారు. ప్రజల మధ్య కౌశిక్ రెడ్డి చిచ్చు పెడుతున్నాడని గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మహిళా గవర్నర్ ను అవమానపర్చావు.. ప్రతిసారి మహిళలను కించపర్చేలా మాట్లాడుతున్నాడు. నీకు తల్లి, చెల్లి లేదా? అంటూ కౌశిక్ రెడ్డిపై అరికెపూడి గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డీ, కేసీఆర్ లు తనకు వందరోజులు భారతీయుడి పాత్ర ఇస్తే కౌశిక్ రెడ్డి లాంటి చీడవురుగులని ఏరిపారేస్తానని ,సమాజాన్ని శుద్ధి చేస్తానని అరెకపూడి గాంధీ అన్నారు. అనర్హత వేటు అంశంపై స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. న్యాయస్థానాలను గౌరవమిస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.

**తన అనుచరులతో కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ....** ఉదయం 11గంటల వరకు కౌశిక్ రెడ్డి రాకపోవటంతో ఎమ్మెల్యే గాంధీ తన



అనుచరులతో కలిసి కొండాపూర్ లోని కౌశిక్ రెడ్డి నివాసానికి వెళ్లారు. పెద్ద సంఖ్యలో గాంధీ అనుచరులు కౌశిక్ రెడ్డి నివాసంవైపు దూసుకురావడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అరెకపూడి గాంధీ పోలీసులను తోసుకొని లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. గాంధీ అనుచరులు కౌశిక్ రెడ్డి ఇంటి గేటును బద్దలు కొట్టేందుకు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు అడ్డుకోవటంతో కౌశిక్ రెడ్డి నివాసం గేటు ఎదుటే అరికవూడి గాంధీ, ఆయన వర్గీయులు బైఠాయించారు. దీంతో పోలీసులు గాంధీని బలవంతంగా అదువులోకి తీసుకొని మాధాపూర్ స్టేషన్ కు తరలించారు.

## శక్తి నిర్వహణలో ఉత్కృష్టతకు 25వ సీఐఐ జాతీయ అవార్డులు




హైదరాబాద్, మేజర్ న్యూస్ : కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) 25వ సీఐఐ నేషనల్ అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఎనర్జీ మేనేజ్మెంట్(శక్తి నిర్వహణ లో ఉత్కృాఎష్టతకు జాతీయ అవార్డులు) 2024 విజేతలను ప్రకటించింది. ఈ ప్రతిష్టాత్మక అవార్డు వివిధ రంగాలలో శక్తి నిర్వహణలో అత్యుత్తమ విజయాలు, ఆవిష్కరణలను గుర్తిస్తుంది, సుస్థిరత్వం సమర్థతకు సంబంధించి సంస్థల నిబద్ధతను చాటిచెబుతుంది. అవార్డుల గురించి ఈ సంవత్సరం సీఐఐ నేషనల్ అవార్డ్ ఫర్ ఎక్సెలెన్స్ ఇన్ ఎనర్జీ మేనేజ్మెంట్ దేశ వ్యాప్తంగా 15కు పైగా రంగాలలోని 570కి పైగా కంపెనీల నుండి రిజిస్ట్రేషన్తో అసాధారణమైన స్పందనను పొందింది. చివరి రౌండ్కు 207 కంపెనీలు షార్ట్లిస్ట్ చేయబడ్డాయి. ఈ కంపెనీలన్నీ శక్తి వినియోగాన్ని గరిష్ఠం చేయడంలో, వినూత్న పరిష్కారాలను అమలు చేయడంలో అత్యున్నత ప్రమాణాలను సూచిస్తాయి.

## పండుగల ఏర్పాట్లపై నగర పోలీస్ అధికారులతో సమావేశం



**మొదటి పేజి తరువాయి :**మానసికంగా సిద్ధం కావాలన్నారు. విధి నిర్వహణలో ఏమాత్రం ఏలాంటి అవరోధాలు ఏదురైతే ,అందుకు తాను మీ వెంటనే నేనుంటానని నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ తగిన ధైర్యాన్ని నూరిపోశారు. స్పెషల్ బ్రాంచ్ అధికారులు ఇటీవల జరిగిన సంఘటనలపై ఉన్నతాధికారులకు వివరించారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు సజావుగా సాగడానికి క్షేత్రస్థాయిలోఉన్న ఇబ్బందులు గురించి వివరించారు. ఊరేగింపు వాహనాలు విగ్రహాల ఏత్తుకు తగ్గట్లుగా నిర్దేశిత మార్గాల్లో వాహనాలు వెళ్ళేలా సూచించారు. ఊరేగింపు మార్గాల్లో రద్దీని తగ్గించి, ఊరేగింపులు సజావుగా సాగేలా చూడాలని ట్రాఫిక అధికారులను ఆదేశించారు. సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి. పటేల్ కాంతిలాల్ సుభాష్,తూర్పు జోన్ డి.సి.పి. బి. బాలస్వామి,ట్రాఫిక్ డి.సి.పి. ఎన్. ఆశోక్కుమార్,టాస్క్ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాస్‌రావుతోపాటు ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలి : డా. ఏ. శ్రీనివాస్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్న సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య విధ్వంసాలు సృష్టించి, రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేసిన ఏమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి పై రాష్ట్ర ప్రభుత్వం చట్ట ప్రకారం కఠినంగా వ్యవహారించి, కఠినంగా శిక్షించాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత డా. ఏ. శ్రీనివాస్ వంజరి ఓ ప్రకటనలో గురువారం డిమాండ్ చేశారు. భారత రాష్ట్ర సమితి హాయంలో కోవర్టుగా మారడమేగాక,మహిళలపై ఏమాత్రం విలువలు లేకుండా మహిళలను కించపరిచేవిధంగా వివాదస్పద వ్యాఖ్యలుచేసిన ఆయనను ప్రోత్సహించేవిధంగా బి.ఆర్.ఎస్. నేతలు ధర్నాలు చేయడంవారికి తగదని,ఇది ఏంతమాత్రం క్షమించరానిదని,పాడి కౌశిక్‌రెడ్డిలాంటి వ్యక్తులవల్ల తెలుగు రాష్ట్రాల ప్రజల్లో మనస్పర్థాలు సృష్టిస్తున్నాడని,ఇలాంటి వ్యక్తిని ఏమాత్రం క్షమించరాదన్నారు. గతంలో అత్యున్నతమైన స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర మహిళా గవర్నునుకూడ ఇదేవిధంగా కించపరిచేవిధంగా వ్యాఖ్యలు చేసినప్పటికి, అప్పుగి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం ఏమాత్రం కౌశిక్‌రెడ్డిమీద చర్యలు తీసుకోకుండా అతనిమీద ఏమాత్రం క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా మరింత ప్రోత్సహించిందని ఆయన గుర్తు చేశారు. ఏమ్మెల్సీ కౌశిక్‌రెడ్డికి మహిళలంటే గౌరవం లేకుండా పోయిందని,అందుకే ఇతను మరింత రెచ్చిపోయి ప్రజాప్రతినిధులను ఏకంగా చీరలు ధరించి, చేతిలో గాజులు వేసుకోమంటూ వివాదస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని,పోలీసు అధికారులను తోసివేసి విధి నిర్వహణలో ఉన్న పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఆయనపై డి.జి.పి. వెంటనే స్పందించి,అతనిమీద కఠిన చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతారని ఆయన చెప్పారు.

## శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ గణనాధుని దర్శించిన అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; గుర్రం పవన్ గౌడ్ పార్సిగుట్ట షాబాద్ గూడా లోని శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న దాన కార్యక్రమం లో పాల్గొన్న లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు శ్రీ గుర్రం పవన్ కుమార్ గౌడ్ మరియు శైలేందర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు...

## సీతాఫల్‌మండి చౌరస్తాలో కాంగ్రెస్ నేత ఎం.పి. రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసిన బీజేపీ నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ నేత ఎంపీ రాహుల్ గాంధీ హిందూ దేవతలపైన హిందుత్వం పైన అవమానించి అవహేళన చేసి అసభ్యకరమైన పదజాలం ఉపయోగించిన హిందూ ద్రోహి రాహుల్ గాంధీ నిజ స్వరూపాన్ని ప్రజలకు తెలియడానికి దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం గురువారం రోజున సీతాఫలమండి డివిజన్ అంబేద్కర్ చౌరస్తా నందు ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి ఆకారం రమేష్ ఆధ్వర్యంలో దిష్టబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, ప్రభు గుప్తా, రాజేశ్వరి, డివిజన్ అధ్యక్షులు అంబాల రాజేశ్వర రావు, హనుమంతు ముదిరాజ్, రాము వర్మ, శ్రీధర్ రావు, మేకల కీర్తి హర్ష కిరణ్, సరోజా, అనూష, ఆకుల సంపత్, రాజేశ్ ముదిరాజ్, గోవర్ధన్, వనమాల శ్రీనివాస్, జమ్మికుంట వేణు, గణేష్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు డివిజన్ పార్టీ నాయకులు మోర్చా నాయకులు సెల్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి మాట్లాడుతూ హిందూ ద్రోహి రాహుల్ గాంధీ తన వైఖరి మార్చుకోవాలని హిందూ దేవతలను కించపరిస్తే మట్టి కరిచి పోతారని, తెలంగాణలో అడుగు కూడా పెట్టనీయమని హెచ్చరించారు. చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకునే విధంగా హిందూ దేశంలో ఉంటూ అమెరికా పోయి హిందుత్వాన్ని హిందూ దేవతలను తిట్టడం హీనమైన చర్యని వెంటనే జాతికి క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేకుంటే రానున్న రోజులలో రాహుల్ గాంధీని రాష్ట్రంలో తిరగనీయకుండా అడ్డుకుంటామని సారంగపాణి హెచ్చరించారు.

## పలు వినాయక మండపాలను దర్శించుకున్న తూము వినయ్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోనీ పలు డివిజన్ లో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను స్థానిక నాయకులతో కలిసి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓబిసి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, ఏనుగుల సందీప్, టింకు పైల్వాన్, పవన్, శ్రీకాంత్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## మౌలాలి ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలి - డీఈఓకు..కాంగ్రెస్ నేతల వినతి

మౌలాలి, మేజర్ న్యూస్: మౌలాలిలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున వెంటనే అవసరమైన తరగతుల కు ఉపాధ్యాయులను నియమించాలని కాంగ్రెస్ నేతలు కోరారు.ఈ మేరకుగురువారం జిల్లా విద్యాశాఖాధికారిని, టీపీసీసీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ మోమిన్ రోషన్ జమీర్, మల్కాజిగిరి మాజీ ఓబీసీచైర్మన్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మౌలాలి ప్రభుత్వ పాఠశాలలో మాథమెటిక్స్, ఇంగ్లీష్, సైన్స్, తెలుగు బోధించే ఉపాధ్యా యులు ఇటీవల ఇతర పాఠశాలలకు బదిలీ అయ్యారని, అదే విధంగా ఉర్దూ మీడియం పాఠశాలకు సముచిత సిబ్బంది లేరని తెలిపారు. ఉపాధ్యాయుల కొరత, విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తాము కోరగా డీఈవో సానుకూలంగా స్పందించారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.



వినతిపత్రం అందచేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, షకీల్, మల్లేష్, మొహమ్మద్, అజయ్, యాసీన్ తదితరులు ఉన్నారు.

## గణేష్ మండపంపై బీరు సీసాలతో దాడి





హైదరాబాద్ మేజర్ న్యూస్ :ఐఎస్ సదన్ డివిజన్ లోని సింగరేణి కాలనీ ఎల్లమ్మ దేవాలయం సమీపంలో ఉన్న గణేష్ మండపం పైన బుధవారం అర్ధరాత్రి కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు బీరు సీసాలతో దాడులు చేస్తున్నారని జై భవాని యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఈశ్వర్ మరియు వెంకటేష్ తెలిపారు.ఈ దాడులు గత నాలుగు రోజులుగా జరుగుతున్నాయని సైదాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకుని నాథుడే లేడు ఈశ్వర్ తెలిపారు.

## అదృశ్యం అయిన 70ఏళ్ళ చెవిటి-మూగ వృద్ధుడు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః 70ఏళ్ళ చెవిటి-మూగ వృద్ధుడు అదృశ్యం అయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలంలోని దేవరంపల్లి "మూలమడా" గ్రామానికి చెందిన గొంగుపల్లి మాణయ్య (70) గత కొంత కాలంగా నగరంలోని మెహిదీపట్నం రైతు బజార్ ప్రాంతంలో తరచుగా ఆకు కూరగాయాలను తీసుకువచ్చేవాడు. ఇదిలా ఉండగా.....ఆగస్టు నెల 30వ తేదిన సంగారెడ్డి చౌరస్తాలో అదృశ్యం అయినట్లు కుటుంబీకులు తెలిపారు. అతని కుటుంబీకులు గత నెల 31వ తేదిన నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో గొంగుపల్లి మాణయ్య అదృశ్యంపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఏవరైనా ఈ ఫోటోలోగల వ్యక్తి ఆచూకి కనబడితే ఫోన్ 955003683, 9701403936 అనే నెంబర్లకు తగిన సమాచారం అందజేస్తే, వారికి తగిన పారితోషికం అందజేస్తామని కుటుంబీకులు తెలిపారు.

## ఉండ్రాళ్ళ స్వామికి హిమాయత్ నగర్‌లో ఘనమైన పూజలు

- విగ్రహ కమిటీల ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ దంపతులు
- సత్కరించి తమఅభిమానాన్ని చాటుకున్న నేతలు
- గణనాధుని ఆశీస్సులు డివిజన్ ప్రజలకు దండిగా ఉండాలి
- వేడుకొన్న కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ దంపతులు



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : గణనాధుని ఆశీస్సుల కోసం హిమాయత్ నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ దంపతులు డివిజన్లోని పలు బస్తీలలో ఉన్న విగ్రహాలను సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులను పలు విగ్రహ కమిటీల అధ్యక్ష ,కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులు గణనాధున్ని భక్తితో పూజించి, ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా డివిజన్లోని ప్రజలకు ఉండ్రాళ్ళ స్వామి ఆశీస్సులు ఘనంగా ఉండాలని అభ్యర్థించారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండేలా చూడాలని స్వామిని వేడుకున్నారు. అనంతరం వినాయక మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాదాలను తమ చేతులు మీదుగా పంపిణీ చేశారు. గణేష్ మహారాజ్ కి జై.. జై బోలో గణేష్ మహరాజ్ అంటూ నినాదాలు చేస్తూ ప్రజలతో కలిసి గణనాధిని సేవలో తరించారు. డివిజన్ లో వినాయక చవితి వేడుకలను ప్రజలు శాంతియుతంగా జరుపుకొవాలని కోరారు. ప్రభుత్వ అధికారులు చూపిన విధంగా గణనాధుని నిమజ్జనం భక్తితో చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## 14న స్వామి వారి లడ్డు వేలం



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :గణపతి నవరాత్రులలో భాగంగా శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో శ్రీ వినాయాక స్వామి వారి వద్ద యుంచి పూజించబడిన (2) లడ్డుల వేలము తేది 14 శనివారము రోజున ఉ.10.00 గం.లకు నిర్వహించనున్నారని ఆలయ ఈవో తెలిపారు. కావున వేలంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశిష్ట లడ్డును దక్కించుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ఎమ్ఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ దక్షిణ రైల్వే జోన్‌లోని సేలం డివిజన్ నుండి రైల్వే ఆర్డర్‌ను సొంతం చేసుకుంది

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎల్ఈడీ వీడియో డిస్‌ప్లేల రూపకల్పన, అభివృద్ధి మరియు తయారీలో గ్లోబల్ లీడర్‌గా ఉన్న ఎమ్ఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఎస్.జి. ఈ, ఎస్ ఏ వద్ద టెలికాం ఆధారిత ప్రయాణీకుల సౌకర్యాల ఏర్పాటు కోసం దక్షిణ రైల్వే జోన్‌లోని సేలం డివిజన్ నుండి అంగీకార పత్రాన్ని అందుకున్నట్లు ప్రకటించింది.ఇటీవల, అమిరిత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద పి.ఎఫ్ %ాఖీ%ని కనెక్ట్ చేయడానికి 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్‌బ్రిడ్జ్‌ను అందించడానికి సంబంధించి టెలికాం మెటీరియల్‌ని సరఫరా, ఇన్‌స్టాలేషన్, టెస్టింగ్ మరియు కమీషన్ కోసం కంపెనీ పశ్చిమ రైల్వే జోన్‌లోని రత్లాం డివిజన్ నుండి అంగీకార పత్రాన్ని అందుకుంది. ఇటీవల, కంపెనీ 30 జూన్ 2024 తో ముగిసిన త్రైమాసికంలో అత్యధిక ఆదాయాలను నివేదించింది.

## చిలకలగూడా పోలీస్ సిబ్బందికి ప్రజలు అభినందనల వెల్లువ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీదేవి నర్సింగ్ హోమ్, విశాల్ మార్ట్ బస్‌స్టాప్ దగ్గర తెల్లవారు జామున 5 గంటల సమయంలో పెద్ద చెట్టు విరిగి పడడంతో భారీగా ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. అది తెలుసుకున్న చిలకలగూడా పోలీసులు సకాలంలో చేరుకొని (ఏఎస్ఐ) అధికారి (దివాకర్) ఆధ్వర్యంలో డిజాస్టర్ సిబ్బందిని పిలిపించి భారీ కొమ్మలను సమన్వయంతో తొలగించారు. స్థానికులు, మార్నింగ్ వాకర్స్ పోలీసులకు, డిజాస్టర్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.





గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్లు జగన్, సత్యనారాయణ, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీజి బీపాస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

## • రాష్ట్ర పురపాలక, పట్టణావృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి • ఎం దాన కిషోర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): టీజి బీపాస్ (తెలంగాణ స్టేట్ బిల్డింగ్ పర్మిషన్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ వెరిఫికేషన్ సిస్టమ్) దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర పురపాలక ,పట్టణాభివృాఎద్ది శాఖ ముఖ్యకార్యదర్శి ఎం దాన కిషోర్ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.లేఅవుట్, భవన నిర్మాణాలకు ఆన్లైన్ ద్వారా నిర్ణీత గడువులో అనుమతులు ఇచ్చే టీజి బీపాస్ దరఖాస్తుల పరిష్కార పురోగతి పై సచివాలయంలో గురువారం ప్లానింగ్ అధికారులతో ముఖ్య కార్యదర్శి సమీక్షించారు.టీజి బీపాస్ దరఖాస్తుల డిస్పోజల్ వేగంగా చేపట్టాలన్నారు.దరఖాస్తుతో జత చేయాల్సిన ఏవైనా డాక్యుమెంట్ లు తక్కువగా ఉంటే ఆ విషయాన్ని దరఖాస్తుదారుడికి తెలియజేస్తూ తిరిగి అన్ని డాక్యుమెంట్ లతో దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు.ప్రస్తుత సంవత్సరం జనవరి నుంచి ఇప్పటి వరకూ టీఎస్ బీపాస్ కింద హెచ్ఎండిఏ జిహెచ్ఎంసి లకు వచ్చిన దరఖాస్తులు వాటి పరిష్కార ప్రగతి పై తనకు నివేదికలు ఇవ్వాలన్నారు.ఇకనుంచి ప్రతి శనివారం టీజి బీపాస్ దరఖాస్తుల పరిష్కార ప్రగతి పై సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.సమావేశంలో డిటిసిపి దేవేందర్ రెడ్డి, హెచ్ఎండిఏ ప్లానింగ్ డైరెక్టర్ లు విద్యాధర్, రాజేంద్ర ప్రసాద్ నాయక్, జిహెచ్ఎంసి చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ , ప్లానింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారులు, డిప్యూటి సిటీ ప్లానర్ లు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి: మనీష్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పైన పార్టీ కార్యకర్తల పైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు చేసిన దాడిని సిల్వర్ మనీష్ కుమార్ మండిపడ్డారు. గురువారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై ఎమ్మెల్యేతో సహా వారి అనుచర వర్గం చేసిన గొడవను తీవ్రంగా తప్పు పట్టారు. బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యేలుగా గెలిచి ఇప్పుడు పార్టీ మారి తమ పార్టీ నేతలపైనే దాడి చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడే ముందు ప్రస్తుతం కొనసాగుతున్న ఎమ్మెల్యే పదవికి అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ గా వ్యవహరిస్తున్న కార్పొరేటర్లు వెంటనే రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలని సిల్వర్ మనీష్ కుమార్ డిమాండ్ చేశారు. పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పైన రాళ్లు గుడ్లు టమాటాలతో దాడి చేసిన ఎమ్మెల్యే గాంధీతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పక్క ప్రణాళికతోనే ఈ దాడి జరిగిందని ఇంటి మీదికి వస్తున్నామని ప్రెస్ మీట్ లో ప్రకటించి అనుచరులతో కలిసి ఇంటి పైన మూకుమ్మడి దాడి నిర్వహించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గాంధీ దాడి చేసేటప్పుడు నివారించడంలో ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ తీవ్రంగా విఫలమైందని అన్నారు. పట్టపగలు ప్రజా ప్రతినిధి మీద ఇలా దాడికి పాల్పడిన ఎమ్మెల్యే తో పాటు అతని అనుచరులను అరెస్టు చేసి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పూర్తిస్థాయి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇలా ప్రజల పక్షాన నిలబడిన ఎమ్మెల్యేల పైనే మరో ఎమ్మెల్యే దాడి చేస్తున్నారంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయనేది ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఈ ఘటనమైన సమగ్ర విచారణ జరిపించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దుండిగల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్



దుండిగల్ మేజర్ న్యూస్ : సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఐపీఎస్ సూచన మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలిసింగ్, ఫ్రెండ్లీ పోలిసింగ్ లో భాగంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కు డిసిపి కోటిరెడ్డి, ఏసీపీ శ్రీనివాస్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ టోర్నమెంట్ లో దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెవెన్యూ, మున్సిపల్ ఉద్యోగులు, పోలీస్ ఉద్యోగులు, ప్రెస్ సోదరులు, పలు గ్రామాల, కాలనీల యువకులు పాల్గొన్నారు. మొత్తంగా 10 రోజులు నిర్వహించిన ఈ ఈవెంట్ లో 14 జట్లు పాల్గొనగా భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ, గండిమైసమ్మ యువకుల టీమ్స్ ఫైనల్లో తలపడగా భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ యువకుల జట్టు ఫైనల్ ట్రోఫీని గెలుపొందారు. అనంతరం గెలుపొందిన జట్టుకి ముఖ్య అతిధిగా పాల్గొన్న డీసీపీ కోటిరెడ్డి ట్రోఫీని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలను, కాలనీల ప్రజలను పోలీసులతో స్నేహ పూర్వకంగా ఉంటూ, ఒకరికొకరు సహకరించుకునేందుకు ఇటువంటి టోర్నీలను నిర్వహస్తున్నామని తెలియజేసారు. ఈ టోర్నీ నిర్వహణకు సహకారం అందచేసిన కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ పోలీస్ స్టేషన్ సీఐ సతీష్, ఎస్సై లు రామ్మోహన్ రెడ్డి, శంకర్, డిఐ సతీష్, భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి బ్యాక్ లాగ్ ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి



సైఫాబాద్/మేజర్ న్యూస్ : ఎస్సి బ్యాక్ లాగ్ ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయ్యాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అసెంబ్లీ, అమరుల స్తూపం వద్ద ఆయన మాట్లాడుతూ, తెలంగాణ వస్తే అణగారిన వర్గాలకు రావాల్సిన ఉపాధి, ఉద్యోగాలు, గౌరవం దొరుకుతాయని ఎంతో ఆశించామని కేసీఆర్ ప్రభుత్వం, పాలకులు ఎస్సి, ఎస్టీ వర్గాలను బలహీన పరిచి తమ ఉద్యోగాలు తమకు దక్కనీయలేదదన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ కి ఎస్సి లు ప్రధానముగా మాలలు నేటికీ కాంగ్రెస్ కు అండగా నిలిచారని . ముఖ్యమంత్రి గుర్తించి ప్రభుత్వం లోని అన్ని విభాగాల్లో ఎస్సి బ్యాక్ లాగ్ అలాగే ఐటీడీ ద్వారా ఆదివాసీ ల బ్యాక్ లాగ్ ఉద్యోగాలు నింపాలని శ్రీకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివాసీ ల కోసం ఏర్పాటు చేసిన ఐటీడీ ని నిర్వీర్యం చేసి ఆదివాసీ ప్రజలను అడవులనుండి పరిశ్రమల పేరుతొ వెళ్లగొట్టే ప్రయత్నాలు విరామించు కోవాలని. వర్గీకరణ అంశం పైన ప్రధాని కూడ తష్టంగా ఉన్నారు కనుక ఎస్సి వర్గీకరణ ను పక్కన పెట్టి యుద్ధ ప్రతిపదికన బ్యాక్ లాగ్ ఉద్యాగాలు భర్తీ చేయాలనీ అలాగే తెలంగాణ లోని అన్ని కులాల గణన వెంటనే ప్రారంభించా లని శ్రీ కృష్ణ డిమాండ్ చేశారు.

# గణేశ నిమజ్జనంలో ఏఐఎన్‌యు వైద్యులు

## పర్యావరణహిత మట్టి విగ్రహానికి ఐదు రోజుల పూజలు, ఐడీఎల్ చెరువులో నిమజ్జనం



హైదరాబాద్, మేజర్ న్యూస్: గణేశుని చతుర్థి ఉత్సవాలు ఐక్యతకు ప్రతీకలని, కులమతాలకు అతీతంగా ఈ ఉత్సవాల్లో అందరూ పాల్గొనడం మన దేశంలోని పలు ప్రాంతాల్లో చూస్తుంటామని ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్యూ) ఆస్పత్రికి చెందిన పలువురు వైద్యులు పేర్కొన్నారు. పర్యావరణ హితంగా ఉండేందుకు మట్టి వినాయకుడినే తాము ప్రతిష్ఠించామని వైద్యులు, సిబ్బంది తెలిపారు. ఈ విషయంలో క్రమంగా అందరికీ అవగాహన పెరుగుతోందని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు బదులు మట్టి విగ్రహాలను పూజిస్తే చెరువులు కూడా కలుషితంగా కాకుండా ఉంటాయన్నారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు అందరి పూజలు అందుకున్న వినాయకుడి నిమజ్జనోత్సవాన్ని గురువారం కూకట్పల్లిలోని ఐడీఎల్ చెరువులో ఘనంగా నిర్వహించారు. నిమజ్జనోత్సవంలో సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్టు డాక్టర్ దీపక్ రాగూరి, సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్టు డాక్టర్ క్రాంతికుమార్, సీనియర్ ఎనెస్థటిస్టు డాక్టర్ సత్యనారాయణ, ఇతర సిబ్బంది పాల్గొని, వినాయకుడికి వినమ్రంగా పూజాదికాలు సమర్పించి అనంతరం ఘనంగా నిమజ్జనానికి తరలించారు.

# అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్‌ద్వారా మీర్జా మోసీన్‌బేగ్‌కు పుస్తకాలను అందజేసిన ఎస్.ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి గృహకల్పలోని టి.ఎన్.జి.ఓస్.యూనియన్ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో గురువారం టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా.ఎస్. ముజీబ్‌హుస్సేనీ (ముజీబ్) ప్రత్యేకంగా ఆర్థిక ఇబ్బందులతో కొట్టాడుతున్న మీర్జా మోహిసిన్ బేగ్ కుమార్తె కుమారి షాహిస్తా బేగ్‌కు కాలేజీ టెక్ట్స్ బుక్స్,నోట్ బుక్స్,స్టేషనరీ సామాగ్రిని అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ తరపున ఉచితంగా అందచేసి,మానవత్వాన్ని చాటారు. ఈ సందర్భంగా ఎస్. ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ తన స్వర్గీయ తల్లిదండ్రుల పేరిట ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా ఏందరో పేద విద్యార్థులకు స్కూల్,కాలేజీ ఫీజును చెల్లిస్తున్నామని,వారికి కావల్సిన స్కూల్ యూనిఫారం,పుస్తకాలు,ఇతర సామాగ్రిని అందజేస్తున్నామన్నారు. సమాజంలో పేద ప్రజలకు సహాయపడడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తున్నదని, వారి దీవెనలు తన ఏదుగుదలకు తోడుపడ్డాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్,జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,కోశాధికారి జె.బాల్‌రాజ్,ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, పూర్వ కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ మొబైల్ షాప్స్ నూతన ఎన్నిక



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హయత్ నగర్ మొబైల్ షాప్స్ అసోసియేషన్ లో ఎలక్షన్స్ పెట్టుకొని నూతన కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. హయత్ నగర్ మొబైల్ షాప్స్ అసోసియేషన్ పరిధిలో ఉన్న అన్ని మొబైల్ షాప్స్ వాళ్ళు ఎలక్షన్ లో పాల్గొని ,ఓటింగ్ ద్వారా అభ్యర్థులను ఎన్నుకోవడం జరిగింది.
అధ్యక్షుడు గా క్లాసిక్ మోబైల్స్ కొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గా హనుమాన్ మొబైల్స్ గంగాధరి నరేష్ మరియు కోశాధికారిగా శ్రీను మొబైల్స్ శ్రీను భూతరాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి వాసుదేవ చారి, గంగాధర్, అఖిల్ చారి,కిరణ్,మల్లేష్, మహేష్ తదితరుల అధ్యక్షత వహించి విజయవంతం చేయడం జరిగింది.

# అన్నదాన సత్ర నిర్మాణానికి దాతల చేయూత అభినందనీయం : మైనంపల్లి హన్మంతరావు



## అన్నదాత సత్రానికి చుంకు శ్రీనివాస్ రూ1 లక్ష విరాళం



మౌలాలి, మేజర్ న్యూస్: మూడుగుళ్ళు ఆలయంలో అన్నదాన సత్రానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భారీ విరాళాలు అందచేయటం అభినందనీయ మని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం రాత్రి మౌలాలి డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీ, సాయి నాథ్ పురం, ఆఫీసర్స్ కాలనీ లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల ను ఉత్సవ నిర్వాహకులు ఆహ్వానం మేరకు ఆయన దర్శించుకున్నారు. మండపంలో నిర్వహించిన విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీల ఫెడరేషన్ సంఘం అధ్యక్షుడు చంకు శ్రీనివాస్ ముదిరాజ్ తన స్వంతంగా నేరేడ్ మెట్ మూడుగుళ్ళు ఆలయ ఆవరణ లో నూతనంగా చేపడుతున్న అన్నదాన సత్రం నిర్మాణానికి తన వంతుగా 1 లక్షరూపాయలు విరాళాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు చేతుల మీదుగా మూడు గుళ్ళు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను, మైనంపల్లి హన్మంతరావు ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలు అన్నారు. ఆలయాలలో అనునిత్యం అన్నదాన కార్య క్రమాలు జరుగుతుంటాయని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు దాతలు తమ వంతు ఆర్థిక సహాయం చేస్తే వారిని ప్రొత్సహించ డంతో పాటు ఎంతో పుణ్యం లభిస్తుందని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలలో భక్తి శ్రద్ధలతో వినాయకుడికి పూజలు నిర్వహించుకోవడంతో పాటుగా, తదుపరి విగ్రహ నిమజ్జనం కూడా శాంతి యుత వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. వినాయకుడి దయతో ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని మైనంపల్లి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు జీఎన్ వీ సతీష్ కుమార్ బి కే శ్రీనివాస్,పిట్టల శ్రీనివాస్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, సంతోష్ రాందాసు, పంజా శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్, షకీల్, ఆగమయ్య, సయ్యద్ మబ్బు, ఫరూక్, మంద భాస్కర్, బాలరాజు యాదవ్, మూడు గుళ్ళు ఆలయ కమిటీ అధ్యక్షుడు పర్ష ఈశ్వర్ యాదవ్, కావలి ఈశ్వర్ యాదవ్. కోశాధికారి బళ్ళారి అశోక్ ముదిరాజ్ సభ్యులు పూలపల్లి సుందర్ యాదవ్, గొట్టి రాజమల్లేశ్ యాదవ్, మానుక రామ కృష్ణగౌడ్, ఆకుల అశోక్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కృష్ణా రావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ద్వాదశాలలో రెండవ జ్యోతిర్లింగం, ఆరవ అష్టాదశ శక్తిపీఠం, ఇలలో వెలసిన కైలాసంగా ప్రసిద్ధి చెందిన శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల గురువారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుగుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మహారాజ్‌ను దర్శించుకున్న అడిషనల్ డిసిపి నరసయ్య



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా మైదానంలో బండపల్లి సతీష్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవంలో భాగంగా గణేష్ మహారాజుని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న అడిషనల్ డీసీపీ నరసయ్య.

# మూడవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

- ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి వెంకటేశం పిలుపు.
- మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించిన సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :2024 సెప్టెంబర్ 22, 23 తేదీలలో కొత్తగూడెం పట్టణంలో జరుగు ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ %ఠ% వర్కర్స్ యూనియన్ 3 వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలనీ ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ %ఠ% వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం పిలుపునిచ్చారు. ఈ మేరకు హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో గురువారం జరిగిన యూనియన్ సమావేశంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ యూనియన్ రాష్ట్ర 3 వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ.. ఏఐటీయూసీ భారతదేశం యొక్క మొదటి సెంట్రల్ ట్రేడ్ యూనియన్ అని, 31 అక్టోబర్, 2020 నాటికి 100 సంవత్సరాలను పూర్తి చేసుకుందని గుర్తు చేసారు. సంఘటిత, అసంఘటిత కార్మికవర్గాల కోసం ఆందోళనలను చేపట్టడంలో నాటి నుండి నేటి వరకు ఏఐటీయూసీ ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని తెలిపారు. కార్మికుల హక్కుల కోసం పలు ఉద్యమాలకి నాయకత్వం వహిస్తూ, అనేక హక్కులను సాధించి పెట్టిందని తెలిపారు. ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ %ఠ% వర్కర్స్ యూనియన్ అనేక పోరాటాలు నిర్వహించి రవాణారంగా హక్కులను సాధించి వారికీ అండగా నిలబడిందని అన్నారు. రవాణారంగా కార్మికుల అనేక సమస్యలు పరిష్కరంకాకుండా ఉన్నాయని, వాటి పరిష్కరానికి బలమైన ఉద్యమాలు నిర్మించాలని వి.ఎస్.బోస్ కోరారు. బి. వెంకటేశం మాట్లాడుతూ... ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ %ఠ% వర్కర్స్ యూనియన్ 3 వ రాష్ట్ర మహాసభలు ఈనెల 22,23 తేదీలలో రెండు రోజులపాటు కొత్తగూడెం పట్టణంలో జరుగనున్నాయని, మొదటి రోజు 50 వేల రవాణారంగా కార్మికులతో భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని అనంతరం ప్రతినిధుల సభ ప్రారంభమౌతుందని, ఈ ప్రతినిధుల సభకు రాష్ట్ర వ్యాప్తంగా అన్నిజిల్లాలనుండి దాదాపు 1000 మంది ప్రతినిధులు పాల్గొంటారని, రవాణారంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు డిమాండ్ తోపాటు అనేక సమస్యలపై ఈ మహాసభలలో చేర్చిస్తామని బి. వెంకటేశం వెల్లడించారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర నేతలు ఏ. బిక్షపతి యాదవ్, ఎస్. అశోక్, ఏం. కృష్ణయ్య, బి. కృష్ణమూర్తి, శ్రీనివాస్, యాదయ్య, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# పురానాపూల్-కార్వాన్ ఆర్య వైశ్య సంఘం వినాయకుడిని లడ్డును లక్ష 28వేలకు దక్కించుకున్న ఐతా కిశోర్‌కుమార్ గుప్తా



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః పురానాపూల్-కార్వాన్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని,ఈసారి 43వ గణేష్ నవరాత్రి వార్షికోత్సవాల సందర్భంగా గురువారం ఉదయం సాముహిక యజ్ఞ మహోత్సవం,మహా అన్న ప్రసాదం కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం నిర్వహించిన గణేష్ లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ఇక్కడి వినాయకుడి లడ్డును కన్వీనర్ ఐతా కిశోర్‌కుమార్ గుప్తా 11 కిలోల బరువుగల వినాయక లడ్డును లక్షా 28వేలకు వేలం పాట పాడి కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ.వి.ఎఫ్. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడిశెట్టి సదానందం గుప్తా,ఐ.పి.పి. యాద శ్రీనివాస్ గుప్తా, ఉత్సవ కమిటీ చైర్మన్ బచ్చు భాస్కర్, అధ్యక్షులు గుండా సురేష్ గుప్తా,ప్రధాన కార్యదర్శి జగిని యాదగిరి,కోశాధికారి సిహెచ్. గోవింద్ గుప్తా,ఉపాధ్యక్షులు ఆకారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలి : సతీష్ అరోరా



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని పరిధిలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా ఆది గణపతిని వేడుకున్నట్లు తెలియజేశారు. గురువారం కెపిహెచ్బి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు బాదర్ల భవాని ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సతీష్ అరోరా సందర్శించి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని అన్నారు. అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.పూజా కార్యక్రమంలో పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, రాజేష్ రాయ్, కన్నాలత, రమాదేవి, కృష్ణకుమారి, రాధా, లక్ష్మి, మనీ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

## కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ



జీడిమెట్ల మేజర్ న్యూస్ :పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా కల్పిస్తున్నదని కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ అన్నారు. 128 చింతల్ డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ కు చెందిన బాలుడు టి.చందు తండ్రి నరసింహ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించి, వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రెండు లక్షల రూపాయలను మంజూరు చేయించారు. మంజూరైన రెండు లక్షల రూపాయల ఎల్ ఓ సి పత్రాలను గురువారం కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వల్లభాయ్ పటేల్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శేఖర్ రావ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కేపీ.వెంకటేష్ గౌడ్, బసవరాజు, ప్రభాకర్ గుప్తా, ప్రకాష్, సుదర్శన్ రెడ్డి, కుమార్ యాదవ్, నరసింహ యాదవ్, వెంకటేష్ యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమానికి ఆహ్వానం

## సునీత మహీందర్ రెడ్డిని కలిసిన దేవరింటి మస్తాన్ రెడ్డి



అల్లాపూర్, మేజర్ న్యూస్ : వి టీమ్ -శ్రీ వరసిద్ది వినాయక నవరాత్రోత్సవాలు శ్రీ వివేకానంద నగర్‌లో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఈనెల 14 శనివారం మహా అన్న ప్రసాద వితరణ జరగనుంది. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా జడ్పీ చైర్మెన్, మల్కాజ్ గిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించింది. శ్రీ వరసిద్ది వినాయక ఉత్సవ కమిటి. సునీతా మహేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందించారు వి టీమ్ ప్రెసిడెంట్, శ్రీ వివేకానంద నగర్ సంక్షేమ సంఘం కంటెస్టెడ్ ప్రెసిడెంట్ దేవరింటి మస్తాన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కనకయ్య ముదిరాజ్, వి టీమ్ వైస్ ప్రెసిడెంట్ పి సుదాకర్, ట్రెజరర్ ఆదినారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను సత్కరించిన నక్క ఫౌండేషన్

● సమాజ పురోభివృద్ధికి, జాతి నడవడికకు గురువే మార్గదర్శనం ● ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఉన్నతికి నక్క ఫౌండేషన్ కృషి ● నక్క ఫౌండేషన్ చైర్మన్, విద్యాభిమాని నక్క శ్రీనివాస్‌యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యస్ఃనక్క వెంకటమ్మ యాదవ్ శ్రీ నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ద్వారా విద్యా వికాసం పేరిట అనేక కార్యక్రమాలు చేపట్టామని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తామని నక్క ఫౌండేషన్ చైర్మన్, విద్యాభిమాని నక్క శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. మన దేశానికి ఉపాధ్యాయులు రాష్ట్రపతులుగా అవ్వడం దాని పరంపర కొనసాగే విధంగా ఉపాధ్యాయ లోకం ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షిఒచారు. పేదలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం మరింత శ్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సెప్టెంబర్ 5వ తేదీ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పలు ప్రభుత్వ పాఠశాలల్లో నక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురు పూజోత్సవం నిర్వహించారు. మొదట సెప్టెంబర్ 5న శ్రీమతి నక్క వెంకటమ్మ యాదవ్ శ్రీ నక్క యాదగిరి స్వామి యాదవ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హయత్‌నగర్, ప్రైమరీ పాఠశాల, హయత్‌నగర్ ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. 6వ తేదీన శ్రీ మతి నక్క భాగమ్మ అలియాస్ బాలమ్మ యాదవ్ శ్రీ నక్క వెంకటస్వామి యాదవ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాహెబ్‌నగర్, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులకు సన్మానం చేవారు. సెప్టెంబర్ 11వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వనస్థలిపురం, ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానం చేసి ఉపాధ్యాయ దినోత్సవ వారోత్సవాలు నిర్వహించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గలత, విజయభాస్కర్‌రెడ్డి, ప్రైమరీ స్కూల్ విమలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నక్క శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సమాజ పురోభివృద్ధికి, జాతినడవడికకు, పురోగతికి మార్గదర్శనం గురువేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఉత్తమ పౌరులుగా, జాతి గర్వించే పౌరులుగా తీర్చి దిద్ద గలిగే గురువులను గౌరవించుకోవడంతో పాటు వారిని ప్రోత్సహించే విధంగా తమ నక్క ఫౌండేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు తమ భివిష్యత్తును ముందే గ్రహించుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతో మంది ఉన్నతులుగా ఎదిగిన విషయాన్ని ఈ సందర్భంగా నక్క శ్రీనివాస్ యాదవ్ గుర్తు చేశారు.

# పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## అడిషనల్ డీసీపీ పి. సత్యనారాయణ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రానున్న మీలాద్ ఉల్ నబి, గణేష్ నిమర్జనం వేడుకలు పురస్కరించుకొని మండపాల నిర్వాహకులు, వివిధ మత పెద్దలు, స్థానిక నాయకులు, నిర్వాహకులతో బాలానగర్ సీఐ నవీన్ కుమార్ పీస్ కమిటీ సమావేశం గురువారం స్టేషన్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు ముఖ్య అధితులుగా హాజరుయారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో మీలాద్ ఉల్ నబి పర్వదినం, వినాయక నిమజ్జనం శాంతిభద్రతల నేపథ్యంలో శాంతి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో ఎటువంటి సమస్యలు, ప్రజలకు ఆటంకాలు సృఎష్టించకుండా, సామరస్యంగా జరువుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని బాలానగర్ అడిషనల్ డీసీపీ సత్యనారాయణ సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ఇతరుల మనోభావాలను గౌరవిస్తూ శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. అందుకు అన్ని వర్గాల వారు పోలీసులకు సహకరించాలన్నారు. గణేష్ మండపాలను ఏర్పాటు చేసినా




వారు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిమ్మర్జనం రోజునా తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గణేష్ నిమర్జనం వేడుకలలో డీజే సౌండ్ నిషేధించామని తెలిపారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో బాలానగర్ డిఐ బి. నాగి రెడ్డి, ఎస్ఐలు హాజీ మియా, మాకబూల్ పాషా, రాంనారాయణ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా...బీసీ కులాల ఐక్యవేదిక ప్రథమ వార్షికోత్సవం



మౌలాలి, మేజర్ న్యూస్:బీసీ కులాల ఐక్య వేదిక మల్కాజిగిరి కమిటి ప్రథమ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం మల్కాజిగిరి నియోజకవర్గం వ్యవస్థాపక అధ్యక్షుడు కామల్ల ఐలన్న ఆధ్వర్యంలో సంతోషిమా నగర్ లోని జీఎస్ ఆర్ గార్డెన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వినాయక్ నగర్, మౌలాలి డివిజన్ ల కార్పొరేటర్లు క్యానం రాజ్యలక్ష్మి, గున్నాల సునీత శేఖర్ యాదవ్ హజరై మాట్లాడారు.గత 78 ఏళ్ళ నుండి దేశ భవిష్యత్ కోసం బి.సి. కులాలు పోరాడుతూనే ఉన్నాయ న్నారు. కాని పార్లమెంట్ లో నేటికి బిసిలకు 15 శాతానికి మించి ప్రాతినిధ్యం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసిన తెలంగాణా అసెంబ్లీలో ప్రతి ఎన్నికలకు బి.సిల ప్రాతినిధ్యం తగ్గుతూ వస్తుందని తెలిపారు. గత అసెంబ్లీలో 23 మంది బి.సి ఎమ్మెల్యేలు ఉంటే ఈసారి 19 మందికి పడిపోయిందన్నారు. జనాభాలో 70 శాతం బీసీలు ఉంటే, అసెంబ్లీలో ఎందుకు తగ్గుతూ వస్తుదంటే రాజకీయ పార్టీలన్నీ అధిపత్య కులాల వారివే, అన్ని పార్టీ నాయకు లు స్వభావం ఒక్కటేనని విమర్శించారు. బీసీలు, దళితుడు ముఖ్య మంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచినా బీసీ ముఖ్య మంత్రి కాలేదని ఆవేదన వెలిబుచ్చారు. జనాభాలో 65 నుండి 70 శాతం బీసీలు ఉండి కూడా 7 శాతం ఉన్న అగ్రవర్ణాలకే ఓటు వేస్తున్నాం. మన హక్కులు మన సాధించు కోవాలంటే మనం ఐక్యంగా నిలబడి పోరాడా ల్సిన అవశ్యకత ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్య వేదిక మల్కాజిగిరి ప్రధాన కార్య దర్శి రొయ్యల కృఎష్ణమూర్తి, కోశాధికారి బత్తిని నర్సింహా గౌడ్,పిట్ల మోహన్ రాజ్, టీఎన్ కృఎష్ణగౌడ్, జీడి. బాలచందర్ గౌడ్, పిట్టల శ్రీనివాస్, జోగు శ్రీనివాస్, సిలుముల కృఎష్ణ, మద్దూరి దుర్గేష్ , రవీంధర్, బి.స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆరాధ్య ప్రియదర్శిని రెడ్డి కూచిపూడి అరంగేట్రం

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ఃరవీంద్రభారతిలో ఆరాధ్యప్రియదర్శిని రెడ్డి కూచిపూడి అరంగేట్రం ఘనంగా జరిగింది. నాట్యాచార్య ఘంటసాల పవన్‌కుమార్,నాట్యాచార్య మేడిది నాగేశ్వరరావు, నాట్యాచార్య దేగల సాంబశివరావు, నాట్యాచార్య సప్పా శివకుమార్, డా.శోభాదేవి ఇంటర్నేషినల్ డయాబెటిక్ స్పెషలిస్టు, గాయత్రి శ్రీరామ్ వేణు ,నాట్యాచారిణి శ్రీవల్లి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. గంజి అనిల్ రెడ్డి , మైనిక జమ్ముల కుమార్తె గంజి ఆరాధ్య ప్రియదర్శిని రెడ్డి . 5వ తరగతి చదువుతుంది. శారద కళాక్షేత్ర భావన కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు భావన పెదప్రోలు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. ఆరాధ్యపలు నృత్యాంశాలను ప్రతిభావంతంగా ప్రదర్శించింది.




# విశ్వకర్మ కౌశల్ విశ్వకర్మలందరికి అందాలి

## మంత్రి బండి సంజయ్‌కి బ్రహ్మాచారి, కౌలె జగన్నాథం వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకేంద్ర ప్రభుత్వం విశ్వకర్మలకు అందించే విశ్వకర్మ కౌశల్ విశ్వకర్మలందరికి అందించే విధంగా కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ విశ్వకర్మ సెల్ రాష్ట్ర కన్వీనర్ పూసాల బ్రహ్మాచారి, కో కన్వీనర్ కౌలె జగన్నాదంలు కేంద్ర మంతి బండి సంజయ్‌ని కోరారు. మంత్రి బండి సంజయ్‌ని వారి నివాసంలో కలిసిన విశ్వకర్మ సెల్ నాయకులు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో అత్యంత వెనుకవడ్డ విశ్వకర్మల అభ్యున్నతికి విశ్వకర్మ కౌశల్ ఎంతోఉపయోగపడుతుందని అందుకోసం ప్రతి ఒక్క విశ్వకర్మ కౌశల్ అందే విధంగా చూడాలని ఈ సందర్భంగా వారు మంత్రికి విన్నవించారు. అదే విధంగా ఈనెల 16వ తేదీన బిజెపి స్టేట్ ఆఫీస్‌లో నిర్వహించనున్న విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంకు హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా కౌలె జగన్నాదం మంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి విశ్వకర్మ సెల్ రాష్ట్ర కన్వీనర్ పూసాల బ్రహ్మాచారి, కో కన్వీనర్ కౌలె జగన్నాదం, మహంకాళి జిల్లా కో కన్వీనర్ ఎల్లంకి వెంకటాచారి, అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, అమర్ తదితరులు పాల్గొన్నారు.

**పండుగ అడ్వాన్స్ విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన కార్మిక సంఘాలు**

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు పండగ అడ్వాన్స్ విడుదల చేయటం పట్ల ఎస్ డబ్లు ఎఫ్ రాష్ట్ర కమిటీ హర్షం వెలిబుచ్చారు. 2017 వేతన సవరణ జరిగిన నేపథ్యంలో పండుగ అడ్వాన్స్ క్లాస్ 3 ఉద్యోగులకు రూ 4500/ నుండి రూ6000/ మరియ క్లాస్ 4 ఉద్యోగులకు రూ4000/ నుండి రూ 5500/ పెంచి అమలు చేయడం పట్ల యాజమాన్యానికి కృఎతజ్ఞతలు తెలిపారు. నియంత పాలనలో ఆర్టీసీ కార్మికులకు 2019 సమ్మె తర్వాత నుండి నిలిపివేసారు .ఆ తర్వాత 2022 సంవత్సరంలో మునుగోడు ఉపఎన్నికల సందర్భంగా మునుగోడు సమాఖ్యతో జరిగిన చర్చల సందర్భంగా ఒక సారీ విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పండుగ అడ్వాన్స్ ఇప్పుడు విడుదల చేస్తున్నారు. రాబోయే కాలంలో కూడా ప్రతి సంవత్సరం రంజాన్ కు ముస్లీంలకు, దసరాకు హిందువులకు, క్రిష్టియన్లకు క్రిస్ మస్ కు తప్పకుండా ఇదే విధంగా పండుగ అడ్వాన్స్ చెల్లించాలని యాజమాన్యముకు ఎస్ డబ్ల్యూ సి రాష్ట్ర కమీటీ విజ్ఞప్తి చేస్తుంది.

# గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

## కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరువుకోవాలని స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ వస్తావా కమిటీ సభ్యులకు సూచించారు. గురువారం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7వ డివిజన్ పరిధిలో నిజాంపేట్ శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి దేవస్థానం, నిజాంపేట్ టెంవుల్ బస్ స్టాప్ వద్ద అచటెస్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వస్తవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, అచటెస్ యూత్ అసోసియేషన్ సభ్యులు, శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి కమిటీ సభ్యులు రామ చారీ, రవీందర్ రెడ్డి, కొండా బాబు, శ్రీనివాస్, లోకేష్, ఆనంద్, లక్ష్మణ్, నరేష్, శివ, రాజు, కెళ్ళా సురేష్, వేణు గోపాల్,దుర్గ ప్రసాద్, లక్ష్మి, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కౌశిక్ రెడ్డి మాటలపై భగ్గుమన్న కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు గొంటివిక్రమ్ యాదవ్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పై నోటికొచ్చినట్టుగా, మహిళలను కించపరిచేలా మాట్లాడడం తనకు తగదని, వెంటనే క్షమాపణ చెప్పాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటివిక్రమ్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తన కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో.. కౌశిక్ రెడ్డి మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని మండిపడ్డారు. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచి, మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అరికెపూడి గాంధీని స్థానికుడు కాదంటూ విద్వేషాలను రెచ్చగొట్టడం తనకు తగదని హెచ్చరించారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్వికులు బీహార్, విజయం నగరం నుంచి వలస వచ్చి నేడు ఆయన తెలంగాణకి ముఖ్యమంత్రి కాలేదా.. కనుక మాటలు జారే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని ధ్వజమెత్తారు. మహిళలను కించపరిచేలా, వారి శక్తి సామర్థ్యాలను తక్కువ చేసేలా ఎమ్మెల్యే గాంధీ ఇంటికి చీర, గాజులను పంపుతాననడం ప్రజా ప్రతినిధిగా మహిళలను అవమానించడమేనని అన్నారు. నిజామును తరిమికొట్టిన చాకలి అయిలమ్మ వారసులు తెలంగాణ ఆడబిడ్డలు, అనే విషయాన్ని గుర్తించాలని కోరారు. తెలంగాణ చరిత్ర తెలవని కౌశిక్ రెడ్డి, నోటికొచ్చినట్లు మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలవుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గాంధీని ఇంటికి రమ్మని, ఇంట్లో కూర్చొని తొడగొట్టడం కౌశిక్ రెడ్డి పిరికితనానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. దీనిపై హరీష్ రావు మాట్లాడుతూ, పాడి కౌశిక్ రెడ్డి మహిళలపై చేసిన మాటలను, సీనియర్ ప్రజా ప్రతినిధి పై చేసిన దుర్భాషలను ఖండించాల్సినది పోయి, రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరడం తన అవగాహన రహిత్యముగా కనపడుతుందని విమర్శించారు. రాజ్యాంగ రక్షణ కోసం, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీని, హరీష్ రావు విమర్శించడం తన స్థాయికి తగదన్నారు. జాతీయ పార్టీ అంటూ టిఆర్ఎస్ ను బీ ఆర్ఎస్ గా మార్చి గత లోక్సభ ఎన్నికల్లో తోక ముడిచి తెలంగాణకే పరిమితమైన నేతలు ,రాబోయే ఎన్నికల్లో మహారాష్ట్ర, గోవా, బీహార్ వంటి రాష్ట్రాల్లో తెలంగాణ హామీలను ప్రచారం చేస్తాననడం సిగ్గుచేటు అన్నారు. రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ రావు, మాటమీద నిలబడకుండా తిరిగి కాంగ్రెస్ ను ఇతర రాష్ట్రాలలో బధనాం చేస్తానంటే, కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని ఉచ్చరించారు. మీ పాలన సరిగా లేనందునన అసెంబ్లీ ఎన్నికల్లో 39, లోక్సభ ఎన్నికల్లో సున్నా సీట్లను తెలంగాణ ప్రజలు అప్పగించారు. దీనికి సిగ్గుపడాల్సింది పోయి ,ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలపై అనుభవం లేని పాడి కౌశిక్ రెడ్డిని ఉసిగొల్పి ,కెసిఆర్ కుటుంబం చలికాచుకుంటుందని ఆక్రోశించారు. తనతో కెసిఆర్ కుటుంబం గుంట నక్కల వేషాలు వేయించడం మాని, మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అరికెపూడి గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కెసిఆర్ కుటుంబం ఆడుతున్న ఈ డ్రామాలు గ్రేటర్ లో జరగబోయే ఎన్నికల్లో ఆంధ్ర ఓటర్లను భయభ్రాంతులను గురించేందుకు జరుగుతున్న కుట్రగా, కేటీఆర్ వారి ఎమ్మెల్యే లు నగరంలో చేసిన కబ్జాల నుంచి హైడ్రా ను తప్పుదోవ పట్టించేందుకు జరుపుతున్న ఆందోళనలుగా తాము బాధిస్తున్నామని పేర్కొన్నారు.

# బీజేపీ సభ్యుత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్

మౌలాలి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ లో బీజేపీ సభ్యుత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పిలుపు నిచ్చారు. గురువారం కార్పొరేటర్ కార్యాలయంలో, బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు అధ్యక్షతన నిర్వహించిన సభ్యుత్వ నమోదు కార్యక్ర మాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..సభ్యుత్వ నమోదు లో తన వంతు సహకారం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఈ సభ్యుత్వ నమోదు పార్టీకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె చెప్పారు.అంతకు ముందు పార్టీ పెద్దలు వాసుదేవరావు మాట్లాడుతూ..1987లో సభ్యుత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం నాటి నుంచి వారి అనుభవాలను తెలిపారు. నేటి సాంకేతిక పరిజ్ఞానంలో సభ్యుత్వ నమోదు కార్యక్రమం చేయడం సులభమని, దీనిని బిజెపి కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త డివిజన్ లోని ప్రజలకు అందుబాటులో ఉంటూ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. తద్వారా బీజేపీ సభ్యుత్వ నమోదును విజయవంతం చేసుకోవటం సులభం అవుతుందని ఆయన



చెప్పారు. మల్కాజిగిరి బిజెపి సీనియర్ నాయకులు శేఖర్ యాదవ్ మాట్లాడుతూ... గతంలో విశ్వకర్మ స్కీమ్ లో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగారావుకి అందజేయాలని సూచించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి,అర్హులైన వారికి లోన్లు రావడానికి తాను కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు పూలపల్లి జగదీష్ యాదవ్, మురళీకృష్ణ, ఫణీంద్రరావు, శివా గౌడ్, రామకృష్ణ, మోహన్ రావు, వెంకటేష్, రాధాబాయి, పోశెట్టి సాయిబాబా, గణేష్, జగదీష్, యాదగిరి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 17 బి బ్లాక్ లో స్థానికులు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్దకు పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణా రెడ్డి ,గడ్డం రాజేశ్వర రెడ్డి, ఎసిరెడ్డి భూపాల్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, గంగుల రాజి రెడ్డి, మాయ బాలనర్శయ్య, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, రమేష్ యాదవ్, ఎడ్ల సంపత్ రెడ్డి, శ్రీనివాస్, డాకురి అక్కిరెడ్డి, కిషోర్, మల్లేశ్ యాదవ్, శరత్ రెడ్డి, కిరణ్, వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.




గణేష్ నవరాత్రుల సందర్భంగా గౌతమీ నగర్ లో నెలకొల్పిన గణేష్ మహారాజును డిప్యూటీ కమిషనర్ ప్రవీణ్ గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# చిన్నారిని అభినందించిన కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :నవరాత్రి ఉత్సవాలలో భాగంగా డివిజన్ పరిధిలో ధర్మపురి కాలనీ నందు చిన్నారి సతీల్లి శ్రేయాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని దర్శించుకొని శ్రేయస్ కి శుభాకాంక్షలు తెలియజేసిన లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో చిన్నారులను మట్టి వినాయకుని గత మూడు సంవత్సరాలుగా సొంతంగా తయారు చేసి పెట్టుటునందుకు చాలా సంతోషకరమని తెలిపారు.కార్యక్రమంలో యశ్వంత్ రాజ్, భగవాంత రాజ్ తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపారాయుడు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కుల వెంకటేశ్వరరావు సందర్శించి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులు జరుపుకోవాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మౌలాలి, మేజర్ న్యూస్: భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులు జరుపుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మౌలాలి వెంకటేశ్వరనగర్ లో జై భవాని అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజకు హజరైన వారిని, అసోసియేషన్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏకే మురుగేష్, జై భవాని అసోసియేషన్ నాయ కులు ముత్యం వెంకన్న గౌడ్, సూర్య ప్రకాశ్, రాంప్రదీప్, నాయకులు వాసగోని శ్రీనివాస్ గౌడ్, గుత్తిచందు, సిలుముల కిరణ్, వేణు, రాంచందర్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# సర్వ గణాలకు అధిపతి గణపతి : శంభీపూర్ క్రిష్ణ





దుండిగల్ మేజర్ న్యూస్ :సర్వ గణాలకు అధిపతి గణపతి అని, వైదిక కాలం నుండి భారతా వనిలో ఆది దైవ స్వరూపంగా ఉపాసించ బడుతున్నాడని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. గురువారం గణపతి నవరాత్రుల ఉత్సవాల భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ బౌరంపెట్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సర్గారి ధర్మారెడ్డి ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా మండపంలో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తొలి పూజలు అందుకునే ఆది దైవం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తొలి పూజలు అందుకునే ఆది ద్కెవం గణపతిని అని, తొలుత ఆరాధించడం వల్ల చేపట్టిన కార్యాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా జరగడమే కాక విజయం సాధిస్తామని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 28వ డివిజన్ పరిధిలో నిజాంపేట్ టెంపుల్ బస్ స్టాప్ వద్ద అచటెస్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు కోలన్ చంద్రశేఖర్ రెడ్డి సందర్శించి, బొజ్జ గణపయ్యను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచటెస్ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# జవహర్‌నగర్ అభివృద్ధి కోసం కృషి

● మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్ ● కార్పోరేటర్ మేక లలితయాదవ్ డివిజన్‌లో డ్రైనేజీ పనులు ప్రారంభం





జవహర్‌నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తున్నానని పట్టణ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. 19వ డివిజన్ కార్పోరేటర్ మేక లలితయాదవ్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ నుంచి గబ్బిలాల్‌పేట్ వరకు మున్సిపల్ సాదారణ నిధులు రూ. 10 లక్షల వ్యయంతో నూతనంగా వేయనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కార్పోరేటర్ మేక లలిత యాదవ్ తో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈసందర్భంగా మేయర్ శాంతిగౌడ్ మాట్లాడుతూ... తాను మేయర్‌గా ఎన్నికైనప్పటి నుంచి ప్రజా సమస్యలు లేకుండా పరిష్కరిస్తు అభివృద్ధి చేస్తున్నా న్నారు. ఎప్పటికి ప్రజలకు సేవకురాలిగా ఉంటానని తెలిపారు. గత పాలకుల వల్ల 19 డివిజన్ అభివృద్ధికి నోచుకోలేదని, తాను కార్పోరేటర్‌గా గెలిచాక కోట్ల రుపాయల నిధులు తీసుకవచ్చి డివిజన్‌ను అభివృద్ధి చేశానని మేకల లలిత యాదవ్ పేర్కొన్నారు. మరో నాలుగు మాసాల్లో మరింత అభివృద్ధి చేసి చూపి స్తానని ఆమె తెలియజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు వెంకటస్వామి, వినోద్, రాజు గౌడ్, అరుణ, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోండి : ఆకుల సతీష్








నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ అధికారులను కోరారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బాచుపల్లి మండలం సర్వేనెంబర్ 454 ప్రభుత్వ భూములో 400 గజాల స్థలం ఆక్రమించుకొని, అప్రోచ్ రోడ్డుగా చూపించుకొని ఆక్యూఎతి కన్స్ట్రక్షన్ హెచ్‌ఎండిఎ నుంచి అక్రమ అనుమతులు పొందడంపై ఫిర్యాదు చేయడమే కాకుండా, ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 454లో 1.34 ఎకరాల భూమికి ఫెన్సింగ్ వేసి రక్షించాలని కోరారు. అదేవిధంగా హెచ్‌ఎండిఏ సైట్ విజిట్ ఆఫీసర్ సుధీర్ కుమార్ ఆక్యూఎతి కన్స్ట్రక్షన్ కి అప్రోచ్ రోడ్ లేకున్నా ప్రభుత్వ భూమిని అప్రోచ్ రోడ్డుగా చూపిస్తూ అనుమతులు ఇవ్వడంపై అడిషనల్ కమిషనర్ కు తెలియజేశామని, బాచుపల్లి రెవెన్యూ అధికారులు కూడా ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఆక్యూఎతి కన్స్ట్రక్షన్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఒకవేళ అధికారులు చర్యలు తీసుకోకుంటే హైడ్రాకు కూడా అతి త్వరలోనే ఫిర్యాదు చేస్తామని ఆకుల సతీష్, పీసరి కృాఎష్ణారెడ్డిలు పేర్కొన్నారు. ఎక్స్ సర్వీస్ మెన్ ప్రభుత్వ భూమి కేటాయింపు అంటూ సర్వేనెంబర్ 166/9 పేరుతో 4.13 ఎకరాల విలువగల ప్రభుత్వ భూమి బౌరంపేట పాత కమాన్ వద్ద ఆక్రమించుకోవడమే కాకుండా రెవెన్యూ అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా నిర్మాణ పనులు చేయడంపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. 100 కోట్లా రూపాయల విలువ చేసే బౌరంపేట కమాన్ కత్వ చెరువు వద్ద ఆక్రమణ, అక్రమ నిర్మాణం పనులకు ఎమ్మార్వో సహకరించడంపై కూడా కలెక్టర్ దృాఎష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. తక్షణమే స్పందించిన అడిషనల్ కలెక్టర్ నిర్మాణ పనులు కూల్చివేయాలని, ప్రభుత్వ భూమి బోర్డు పెట్టాలని అవసరం అయితే కోర్టుకి కౌంటర్ ఫైల్ చేయమని, 166/9 ఎన్వోసీని కూడా పరిశీలించమని దుండిగల్ ఎమ్మార్వోని ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అరుణ్ రావు, కుమార్ గౌడ్, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసిన మలక్‌పేట్ బిజెపి నాయకులు



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::బిజెపి తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలువుమేరకు మలక్పేట్ బిజెపి నాయ కులు గురువారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ దేశం గురించి మరియు హిందు వులపై చేసిన అనుచిత వ్యాఖ్య లను నిరసనగా మూసారా ంభాగ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు బొక్క మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో ప్రజాస్వామ్యం బతకడం లేదని మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. దేశంలో ఒక బాధ్యత గల ప్రతిపక్ష నేతగా ఉండి ఇలా వ్యాఖ్యలు చేయడం బాధాకరం దేశంలో ఒక బాధ్యత గల వ్యక్తి దేశ హోదాని పెంచే విధంగా ఉండాలి తప్ప, దిగజారే విధంగా ఉండకూడదు ఇలాంటి మాటలు మాట్లాడటం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. భారతదేశంపై హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పకుంటే తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేస్తామని మలక్పేట్ బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సందడి సురేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, నరసింహా, గజానంద్, శ్రీకాంత్, చందు, ప్రదీప్, భరత్, శ్రీనివాస్, కిరణ్ పవన్, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ నియోజకవర్గంలో డ్రైనేజి సమస్యలకు శాశ్వత పరిష్కారం



కాప్రా,మేజర్ న్యూస్..ఉప్పల్ నియోజకవర్గంలో డ్రైనేజి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కాప్రా డివిజన్ కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి తో కలిసి అయన వాటర్ వర్క్ ఎండి అశోక్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా కాప్రా డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు జవహర్ నగర్ కార్పోరేషన్ కాలనీలలో నుంచి వచ్చే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన వాటర్ వర్క్ ఎండి అశోక్ రెడ్డి అతి త్వరలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు తగిన ప్రతి పాదనలు సిద్దంచేయాలని అధికారులను ఆయన అదేశించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్,కాంగ్రేస్ నాయకులు రఫిక్, తావిడబోయిన గిరిబాబు,వల్లపు శ్రీకాంత్ యాదవ్,తదితరులు పాల్గోన్నారు.

## మధురానగర్ నవయువ నాగ గణపతికి ఎమ్మెల్యే మాగంటి ప్రత్యేక పూజలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ బి-బ్లాక్‌లో నవయుగ నాగ గణపతి ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కమిటీ వారు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేదీప్య విజయ్, ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, వంశీ, శరత్, ధర్మారెడ్డి, ప్రఖ్యాత్‌రెడ్డి, దర్శన్‌రెడ్డి, రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నా ఇంట్లో నేను ఉంటే దాడి చేశారు

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



కొండాపూర్,మేజర్ న్యూస్ : హత్య చేయడానికి నా ఇంటి వద్దకు వచ్చారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు భారాస పార్టీ తడాఖా చూపిస్తాం. గురువారం అరెకపూడి గాంధీ చేసిన చర్యకు శుక్రవారం ప్రతిచర్య ఉంటుంది. గాంధీ కృా ఎష్ణా జిల్లా నుంచి హైదరాబాద్కు వచ్చారు. నేను నిఖార్సయిన తెలంగాణ బిడ్డను. ఆందోళన చేపట్టినవారు మహిళలపై కూడా దాడి చేశారు. నన్ను హత్య చేసే ప్రయత్నం చేశారు. నా ఇంట్లో నేను ఉంటే దాడి చేశారు. దాడి విషయాన్ని సీపీ దృాఎష్టికి తీసుకెళ్లాలని ఫోన్ చేస్తే ఎత్తలేదు. శుక్రవారం ఉదయం 11 గంటలకు అరెకపూడి గాంధీ ఇంటికెళ్లి గులాబీ కండువా కప్పుతాం అని కౌశిక్రెడ్డి తెలిపారు.

## సైబరాబాద్ సీపీ ఆఫీస్ దగ్గర ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నేతలు అరెస్ట్

**హరీష్‌రావుతో పాటు బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు**

**అరికెపూడీ గాంధీపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్**



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలంటూ సీపీ కార్యాలయం వద్దకు బీఆర్ఎస్ నేతలు వెళ్లి ఆందోళన చేపట్టారు. దీంతో.. తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. హరీశ్రావుతో పాటు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే అరికెవూడి గాంధీని అరెస్టు చేయాలని, దాడికి సహకరించిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.మరోవైపు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడి ఘటనలో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో అరికపూడి గాంధీతోపాటు 19 మంది పైన కేసులు నమోదయ్యాయి. మరికొంత మందిని కూడా కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. కేసు నమోదు అయిన వారికి 41 కింద నోటీసులు ఇచ్చి అరెస్టు చేసి వ్యక్తిగత పూచికత్తు మీద విడుదల చేశారు.

## ఆసిఫ్‌నగర్ మండల పరిధిలో నాలాలు,ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తాం : తహసీల్దార్ సిరిప్రగడ జ్యోతి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ఆసిఫ్‌నగర్ మండల పరిధి లోగల నాలాలు,ప్రభుత్వ స్థలాలు,మూసినది ఎఫ్.టి.ఎల్.,బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని ఆసిఫ్‌నగర్ మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి హెచ్చరించారు. తన కార్యాలయంలో ఆమె "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ హైడ్రా చేపడుతున్న కూల్చివేతలకు అనుగుణంగా తమ మండల పరిధిలోకూడ ఆలాంటి అక్రమ నిర్మాణాలను చేపడితే, వాటిని కూల్చివేస్తామన్నారు. మూసీనది సుందరీకరణలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిగా ఎంతో ప్రతీష్టాత్మకంగా తీసుకుని, మూసినదిని సుందరీకరణ చేసేందుకు శ్రీకారం చుట్టారని, అందులో భాగంగా మూసీ నదిలో అక్రమ నిర్మాణాలు,కట్టడాలను ఇంతకుముందే తమ మండల సర్వేయర్ ప్రత్యేకంగా గుర్తించి,పూర్తి నివేదికను హెచ్.ఎం.డి.ఏ. అధికారులకు తగిన నివేదికను అందజేయడం జరిగిందన్నారు. మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలు,నాలాలు,మూసినది ఎఫ్.టి.ఎల్.,బఫర్ జోన్‌లలో అక్రమ నిర్మాణాలకు ఏవరు పాల్పడితే,సహించేదిలేదని, వర్షం పడినప్పుడు వరద నీరు సాఫీగా ప్రవహించే మార్గంలో అక్రమ నిర్మాణాలు చేపడితే,వారిమీద కఠిన చర్యలు తప్పవని,ఆలాంటి కట్టడాలను కూల్చివేస్తామని ఆమె హెచ్చరించారు. నాలాలను ఆక్రమించి,వాటిమీద,వాటిని అనుకుని నిర్మాణాలు చేపట్టినవారిమీద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించామన్నారు.

# వెర్టెక్స్ సద్గురు కృపలో ఆకట్టుకున్న శ్రీ కృష్ణ రాయబారము

### కళాకారులను సత్కరించిన నిర్వాహకులు రామ్మోహన్‌రావు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:వినయక చవితి నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని శ్రీ చోడేశ్వర నాట్య కళా మండలి వారి ఆధ్వర్యంలో నిజాంపేట రోడ్ కూకట్‌పల్లిలోని వెర్టెక్స్ సద్గురు కృప రెసిడెంట్స్‌లో శ్రీ కృష్ణ రాయభారము నాటక ప్రదర్శన నిర్వహించారు. వెర్టెక్స్ కృప రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సహాయ సహకారాంతో ఈనెల 11వ తేదీ రాత్రి 7 గంటలకు నిర్వహించిన ఈ నాటక ప్రద ర్శనలో శ్రీ కృష్ణుడుగా కుందుర్తి వెంకటక్రిష్ణ, దుర్యోదనుడుగా పుచ్చా సాంబశివారెడ్డి, కర్ణుడుగా మల్లాది వెంకటరమణ, వికర్ణుడుగా అరికట్ల వెంకటేష్, ధృతరాష్ట్రుడుగా వి. ఎల్. నర్సింగరావు, గాంధారిగా డా. జంధ్యాల సుబ్బలక్ష్మి, భీష్మడుగా పి.ఎస్.ఎస్ శేఖరుడు, ద్రోణుడుగా యం. రాంమోహన్‌రావు, అశ్వత్థామగా పులిగడ్డ మంగపతిరావు నటించి ప్రదర్శనకు విశేషంగా హాజరైన ప్రేక్షకుల మన్నలు పొందారు. ఈ నాటకానికి డి. శ్రీనివాస్ సంగీతం అందించగా, బి వెంకటస్వామి మేకప్ చేశారు. కుందుర్తి వెంకటక్రిష్ణ డైరక్షన్‌లో సాగిన ఈ నాటక ప్రదర్శన ఆద్యంతం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. నాటక ప్రదర్శన అనంతరం నిర్వాహకులు సి.హెచ్. రామ్మోహన్‌రావు కళాకారులను ఘనగా సత్కరించారు.

## కార్నియా మార్పిడులలో ప్రపంచానికి దారి చూపిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్రపంచంలో ఏ సంస్థ కూడా ఎన్నడూ సాధించని విధంగా అత్యధిక కార్నియా మార్పిడులు చేసిన విశిష్టతను ఎల్ వి ప్రసాద్ లోని శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ సాధించింది. 1987లో స్థాపించినప్పటి నుంచి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ 50,000కు పైగా కార్నియా మార్పిడులు చేసింది.

శ్రద్ధా పూరితమైన మా వైద్యుల మరియు విస్తారిత బృందం మరియు ప్రపంచవ్యాప్తంగా తమ నిధులు, సమయం మరియు ప్రతిభను ఉదారంగా వెచ్చించే మా మద్దతుదారులు మాపై ఉంచిన విశ్వాసం వలన ఈ బృహత్తరమైన విజయం సాధ్యమయింది. ఇదంతా తమ శోక సమయంలో కార్నియా దాతల కుటుంబాలు చూపిన ఉదారతవలన మాత్రమే సంభవమయింది.

ఎల్విపిఇఐలో రూపొందించబడిన అత్యుత్తమ కేంద్రాలలో మొట్ట మొదటిది శాంతిలాల్ సంఘ్వి కార్నియా ఇన్స్టిట్యూట్ (ఎస్ఎస్సిఐ). ఒక ప్రపంచ వనరుల కేంద్రంగా ఆశించబడిన ఈ కేంద్రం ప్రపంచంలోని కార్నియా వైకల్యం మరియు అంధత్వ కారణాలు మరియు రూపాలన్నిటినీ ప్రభావితం చెయ్యడానికి పనిచేస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా కార్నియా సంరక్షణా సౌకర్యాల సామర్థ్య నిర్మాణం మరియు అభివృద్ధికై ఒక పెద్ద వనరు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద కార్నియా సేవలలో ఒక దానిని నిర్వహిస్తున్నది, సంరక్షణ నాణ్యత మరియు అందుబాటుకు గణనీయమైన సహకారాన్ని అందిస్తున్నది, అధిక నాణ్యత గల శిక్షణ కార్యక్రమాలు మరియు పరిశోధనలో అగ్రగామిగా ఉంది.

ఈ విజయానికి పునాది ఎల్విపిఇఐ నేత్రనిధి వ్యవస్థ. దక్షిణ మరియు తూర్పు భారతదేశంలో వ్యాపించిన, నాలుగు నేత్ర నిధులు (రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి %-% హైదరాబాద్, మోహ్సిన్ నేత్రనిధి %-% విశాఖపట్నం, దృష్టి దాన్ నేత్రనిధి %-% భుబనేశ్వర్, టికెఈబి %-% విజయవాడ) ప్రస్తుతం ప్రతి సంవత్సరం 12,000కు పైగా నేత్రదానాలను అందుకుంటున్నాయి. వీటి సఫలత వలన, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిషా రాష్ట్రాలలో కార్నియా మార్పిడుల కొరకు వెయిటింగ్ లిస్ట్ లేదు.

1989లో స్థాపించబడినప్పటి నుంచీ, రామాయమ్మ అంతర్జాతీయ నేత్ర నిధి (ఆసియా–పసిఫిక్ ప్రాంతంలో అతి పెద్దది) 510000కు పైగా కార్నియాలను భద్రపరిచే మాధ్యమం (ఎంకె మీడియం) వయల్స్ ఉత్పత్తి చేసింది మరియు

### ప్రపంచంలోనే అత్యధికంగా 50,000 పైగా కార్నియా మార్పిడులు

129500ం కార్నియాలను సేకరించింది.

ఎల్ వి ప్రసాద్ స్థాపనాధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావు తన భావాలను వ్యక్తీకరిస్తూ, "మేము ఈ ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు, అనేక సంశయవాదులు మమ్మల్ని నిరుత్సాహపరిచారు. ఈ శంకించే వారినందరినీ తప్పుగా నిరూపించినందుకు నేను సంతోషిస్తున్నాను. అనేక మెలికలు మరియు మలుపులతో కూడి, ప్రతి మలుపులో నేర్చుకున్న పాఠాలతో జరిగింది ఈ ప్రయాణం. సంవత్సరాలుగా అవిరామంగా పనిచేసిన నా బృందాన్ని చూసి నేను గర్విస్తున్నాను, ఈ మైలురాయి చేరిన సందర్భంగా వారిని అభినందిస్తున్నాను," అన్నారు.

గత 35 ఏళ్లలో 1.2 లక్షల కార్నియాలను సేకరించామన్నారు. ఇది ఆసియా పసిఫిక్ ప్రాంతంలో అత్యధికం అన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఈ 37 సంవత్సరాలలో యాభై వేల కార్నియా మార్పిడి చేసిందన్నారు. ఇప్పటివరకు ప్రపంచంలో ఏ ఇతర సంస్థ ఇంత ఎక్కువ ట్రాన్స్‌ప్లాంట్లను చేయలేదన్నారు. ఈ దేశానికి కావాల్సింది రూ. 50 కోట్ల పెట్టుబడి, 50 కంటి బ్యాంకులు, సంవత్సరానికి 200 ట్రాన్స్‌ప్లాంట్లు చేసే 500 యాక్టివ్ కార్నియా ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్లు, కార్నియా సేకరణ కలిగిన 500 ఆసుపత్రులు మాత్రమేనన్నారు. ఇది చాలా చిన్న సమస్య అని, దీనిని సులభంగా పరిష్కరించవచ్చని తెలిపారు.

ఎల్విపిఇఐ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్ ఈ మహత్వపూర్ణ సమయంలో తన భావాలను పంచుకుంటూ, "ఈ మైలురాయి డా జి ఎన్ రావు దృఢ సంకల్పం మరియు తమ సమయం, ప్రతిభ మరియు ధనంతో మాకు మద్దతునిచ్చిన భారతదేశంలోని మరియు విదేశాలలోని అనేక వ్యక్తులు, సంస్థల వలన సాధ్యమయింది. వారి మద్దతు మరియు మార్గదర్శకత్వానికి వారిలో ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు. ఈ అద్భుతమైన బృందాన్ని చూసి నేను గర్విస్తున్నాను," అన్నారు.

అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధి చెందిన దేశాలలో కార్నియా సమస్యలు వేర్వేరుగా ఉన్నాయన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ సమస్య వ్యవసాయం, చేతితో పని చేసే సమయంలో జరిగే సాధారణ గాయం కారణంగా ఎక్కువగా ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు కంటి నిపుణుడి సహాయానికి బదులు అంధత్వానికి దారితీసే స్వీయ నివారణలను ఆశ్రయిస్తారన్నారు. అతి ముఖ్యమైన కారణాలలో ఒకటి కార్నియా ఇన్ఫెక్షన్ అన్నారు. మరొకటి కార్నియా గాయాలు అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో సన్నిహిత సంబంధాల వివాహాలు కూడా ఒక కారణమన్నారు. ఇటీవల క్యాటరాక్ట్ శస్త్రచికిత్సలు సరిగ్గా చేయకపోవడం కూడా కారణమవుతుందని చెప్పారు. గాయాల వల్ల దృష్టి కోల్పోవడం నివారించదగ్గదన్నారు.

## జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ప్రారంభం




హైదరాబాద్ మేజర్ న్యూస్ : జెడ్ ఎఫ్ లైఫ్ టెక్, మెరుగుపరచబడిన ప్రముఖ నిష్క్రియ భద్రతా సాంకేతికత ప్రొవైడర్ వాహన ప్రయాణీకుల రక్షణ, దాని అత్యాధునిక గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్‌ను తెలంగాణ ఐ టి ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంబించారు . హైదరాబాద్, భారతదేశం. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ప్రారంభోత్సవం జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ యొక్క జెడ్ ఎఫ్ నుండి కార్వే–అవుట్‌లో భాగం సెప్టెంబరు నెలాఖరులోగా పూర్తయ్యే అవకాశం ఉన్న గ్రూప్‌లో గణనీయమైన ముందడుగు వేస్తుందిస్థానిక మరియు ప్రపంచ ఆవిష్కరణలకు సంస్థ యొక్క నిబద్ధత.జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రుడాల్ఫ్ స్టార్క్ మాట్లాడుతూ, "ప్రారంభోత్సవం మా ప్రపంచాన్ని బలోపేతం చేస్తుందిఅభివృద్ధి పాదముద్ర. మన వృద్ధికి కస్టమర్ సామీప్యత చాలా ముఖ్యమైనది మరియు భారతదేశం పెరుగుతున్న మార్కెట్. అదే సమయంలో, మేము భారతదేశం వెలుపల ప్రపంచ ఇంజనీరింగ్ అవసరాలను చాలా త్వరగా మరియు పోటీగా అందించగలము.జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవికుమార్ తిరుముకులు మాట్లాడుతూ, "ఈ అత్యాధునిక సదుపాయం మాది.సామర్థ్యాలు, ఆవిష్కరణలు మరియు ప్రపంచ నిశ్చితార్థానికి నిబద్ధత. సాంకేతికత అభివృద్ధిపై దృష్టి సారిస్తుంది నిష్క్రియ భద్రత, మేము మా సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా సహకార సంస్కృతిని పెంపొందించుకుంటున్నాము మరియు సరిహద్దులు దాటి జ్ఞానాన్ని పంచుకోవడం. ఈ కేంద్రం ఇన్నోవేషన్, డ్రైవింగ్ పురోగతికి దారి చూపుతుంది భద్రతా ప్రమాణాలు మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా వినియోగదారులకు గణనీయమైన విలువను అందించడం. మేము పుష్కోనసాగుతుందిసాధ్యమయ్యే వాటి సరిహద్దులు, సురక్షితమైన, మరిన్నింటిని రూపొందించడంలో మా బృందం చూపే ప్రభావాన్ని చూడటానికి నేను సంతోషిస్తున్నాను అందరికీ స్థిరమైన భవిష్యత్తు."జెడ్ ఎఫ్ గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్ ఆకాష్ పాసే ఈ వ్యూహాత్మక చర్య గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు, "ఈ ప్రారంభోత్సవం భారతదేశం పట్ల జెడ్ ఎఫ్ యొక్క శాశ్వత నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ అత్యాధునిక కేంద్రం కీలక పాత్ర పోషిస్తుంది భారతదేశంలో మా పాదముద్రను విస్తరించడంలో పాత్ర, కీలకమైన ప్రాంతాలలో నిష్క్రియ భద్రతలో పురోగతి. 200ంతో ఉద్యోగులు మరియు వ్యూహాత్మక పెట్టుబడులు, ఈ విస్తరణ భద్రతా సాంకేతికత మరియు మా పనిని మరింత మెరుగుపరుస్తుంది భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రముఖ పరిశ్రమల ఆటగాళ్లతో సహకరించడానికి మాకు వీలు కల్పిస్తుంది. పెరుగుతున్న ఇంజనీరింగ్ విభాగం స్థానిక ప్రతిభను పెంపొందించడానికి మరియు ప్రపంచ అవసరాలను తీర్చడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ ని విభిన్న రంగాలలోని కస్టమర్‌ల కోసం భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న భద్రతా పరిష్కారాల కోసం ఒక ముఖ్యమైన కేంద్రంగా మార్చడం.అత్యుత్తమ నాణ్యతతో నడిచే గ్లోబల్ యొక్క విభిన్న కస్టమర్ బేస్‌తో బలమైన సంబంధాల ఆధారంగా మరియు రీసెర్చ్ %డ% డెవలప్‌మెంట్ సహకారాలు అలాగే బలమైన గ్లోబల్ ఇన్నోవేషన్ ప్లాట్‌ఫారమ్, జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ ప్రఖ్యాత వాహన తయారీదారులకు సరఫరాదారుగా మంచి స్థానంలో ఉంది.

## వినియోగ దారుల అభిరుచులకు అనుగుణంగా అభరణాలను అందించడమే మాలక్ష్యం : ఎండి ఘనశ్యామ్ ధోలాకియా



కాప్రా,మేజర్ న్యూస్..వినియోగదారులకు అనుగుణంగా సరికొత్త డిజైన్ లలో అభరణాలను అందించడమే తమ లక్ష్మమని హరికృష్ణ గ్రూప్ వ్యవస్థాపకుడు,కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యూవలరీ మేనేజింగ్ డైరెక్టర్ ఘనశ్యామ్ ధోలాకియా పేర్కొన్నారు. గురువారం ఎఎస్ రావునగర్ లో తమ షోరూంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా తమ కిస్నా షోరూంలు 38 ఉన్నాయన్నారు. హైదరాబాద్ లో తమకు 4నాలుగు బ్రాంచ్ లు ఉన్నాయని,దీంతో పాటు సోమాజీ గూడలో ప్రారంభించామని తెలిపారు. ఆనంతరం అండ్ కిస్నా డైమండ్ అండ్ జ్యూవలరీ డైరెక్టర్ పరాగ్ షా మాట్లాడుతూ వజ్రాభరణాల తయారీలో 100శాతం తగ్గింపు,బంగారు అభరణాల తయారీలో 20శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

# గణనాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

## ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తి శ్రద్దలతో జరుపుకోవాలి : బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః గణపతి నవరాత్రోత్సవాలను భక్తి శ్రద్దలతో ప్రశాంతంగా జరుపుకోవాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. ఉత్సవాలలో భాగంగా గురువారం ఆయన డివిజన్ పరిధిలోని గౌతమినగర్, విజయపురి కాలనీ ఫేస్-2, మహదేవ్ యూత్ అసోసియేషన్ విజయపురి కాలనీ, పద్మావతీ కాలనీ, పివిఆర్ కాలనీ, బాలాజీనగర్, పోలీస్ కాలనీ, బిఎన్‌రెడ్డినగర్ ఫేస్3, శ్రీపురం కాలనీ ఫేస్-2లలో జరిగిన ఉత్సవ కార్యక్రమాలలో పాల్గొని బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మండపాలలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలను కార్పోరేటర్ తిలకించారు. పివిఆర్ కాలనీలో జరిగిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్వాహకులు కార్పోరేటర్‌ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెవైఎం సెక్రటరీ పవన్‌రెడ్డి, నాయకులు మురళి, గునగంటి మహేష్‌గౌడ్, అఖిల కాలనీ అధ్యక్షులు రాజుగౌడ్, లచ్చిరెడ్డి, సుబ్బారావు, శ్రీధర్‌రెడ్డి, పివిబిడి శర్మ, ముడుపు సందీప్‌రెడ్డి, యాదగిరిరావు, సునీల్, శారద, రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర గణేష్ యువజన సంఘం నవరాత్రోత్సవాలు

## గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సంజయ్‌కుమార్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మహాగణపతి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని, శాంతి సమాజం ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు. దేశ వ్యాప్తంగా ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించుకునే గణేష్ నావరాత్రోత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఇంజాపూర్ ప్రకాష్‌నగర్ కాలనీలో ఫ్రీ వెంకటేశ్వర గణేష్ యువజన సంఘం అధ్యక్షుడు మల్లెల ధన్‌రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణ నాదుని మండపాన్ని నిర్వాహకుల కోరిక మేరకు సందర్శించిన సంజయ్‌కుమార్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంజయ్‌కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను భక్తి శ్రద్దలతో జరుపుకుంటున్న నిర్వాహకులు స్వామి వారి నిమజ్జనం కార్యక్రమాన్ని కూడా భక్తి శ్రద్దలతో శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. నిమజ్జనం సమయంలో ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా జరుపుకోవాలని, పోలీసుల సూచనలు, సలహాలు పాటించాలని ఈ సందర్భంగాసంజయ్‌కుమార్ సూచించారు. కార్యక్రమంలో శ్రీను, బాబ్లీ, శ్రీకాంత్, శశి, శ్యామ్, అజయ్, నాని, చరణ్ పాల్గొన్నారు.



# సంపద అంతా ఒకే చోట కేంద్రీకృతం అయితే సామాజిక, ఆర్థిక అసమానతలు పెరుగుతాయి

- అసమానతల తొలగింపుకు సమ సమాజ నిర్మాణం జరగాలి
- సమ సమాజ నిర్మాణానికి జాతి సంపద అందరికి చేరాలి
- హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ కన్వీనర్ డాక్టర్ ఏ.ఎస్.శ్రీనివాస్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః దేశ సంపద అంతా ఒకే చోట కేంద్రీకృతమై ఉంటే ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలు తలెత్తే అవకాశం ఉందని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ కన్వీనర్ డాక్టర్ ఏ.ఎస్. శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన సూర్యతో మాట్లాడుతూ లక్షలాది మంది ప్రజలు తినగానికి తిండి, ఉండడానికి ఇల్లు, కట్టుకోవడానికి బట్ట లేక ఇబ్బంది పడుతున్న నేపద్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న సంఘటనలు కలకలం రేపుతున్నాయని శ్రీనివాస్ పేర్కొన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే అక్రమంగా సంపాదించి రాత్రికి, రాత్రి కోటీశ్వరులుగా మారుతున్న రాజకీయ నాయకులు కొంతమంది ప్రభుత్వ ఐ.ఏ.ఎస్ అధికారులు ప్రజాధనాన్ని దోచుకుంటూ కోటీశ్వరులుగా మారడం ఆర్థిక అసమానతలకు చోటిచ్చినట్లు కాదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజాధనాన్ని దోచుకొని ఇతర ప్రాంతాలలో దాచుకొని ఇక్కడి ప్రజలకు శఠగోపం పెట్టి ఎక్కడో విదేశాలలో తలదాచుకుంటూ కనీసం కమీషన్లు పిలిచినా రాని వారిని ఏమనాలి అని అన్నారు. సంపదంతా కొంతమంది చేతుల్లోనే ఉండడం వల్ల సంపదను అందుకోలేని నిరుపేదలు మంచి చదువు చదువుకొని కూడా ఉన్మాదులుగా మారే అవకాశం ఉంటుందని వారిలో కొత్త కొత్త ఆలోచనలు వచ్చి వారు హింసాత్మక చర్యలకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం, సంపదను నేనెందుకు దక్కించుకోరాదు అని పెడమార్గాలు పట్టే అవకాశం ఉంటుందని, దీంతో వారు ఉగ్రవాదులుగా, తీవ్ర వాదులుగా మారే అవకాశం ఉంటుందని ఏ.ఎస్. శ్రీనివాస్ అభిప్రాయం వ్యక్తం చేశారు. అందుకే ప్రభుత్వాలు కూడా ప్రజల సమస్యలపై ఎక్కువ ఫోకస్ చేయాలని వారికి కనీస వసతులు కల్పించేందుకు పథకాలు సంసిద్ధం చేయాలని ఉచితంగా ఇచ్చి వాళ్లను సోరులుగా చేయకుండా వారికి నచ్చిన వృత్తిలో వారి నైపుణ్యానికి తగ్గట్లు శిక్షణ ఇచ్చి వారి కాళ్లపై వారు నిలబడే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు ప్రభుత్వాలు పూనుకోవాలని ఆయన కోరారు. దేశ సంపద కేవలం అంబాని, ఆదాని లాంటి వాళ్ల వద్దనే కేంద్రీకృతమై ఉందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అలాంటి వారికి వత్తాసు పలకడం దురదృష్టకరమన్నారు. ఇటీవల భారత్‌లో అత్యంత సంపన్నుడైన ముఖేష్ అంబాని చిన్న కుమారుడి పెళ్లి వేడుకలు తీవ్ర చర్చనీయంశానికి దాని తీశాయని పుత్రుడి వివాహానికి ప్రపంచ నలుమూలల నుంచి అతిరధులు హాజరయ్యారని వాస్తవానికి ఈ పెళ్లి వేడుకలు గత కొన్ని నెలలుగా జరుగుతున్నాయని ప్రతి సందర్భంలోను ప్రముఖులు హాజరవుతూ బాలీవుడ్ సినిమాలను సైతం మరిపించేలా కార్యక్రమాలు జరుగుతున్నాయని వేడుకల కోసం అంబానీ అక్షరాల 5 వేల కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు కొన్ని కథనాలు వెలువడుతున్నాయని తన తనయుడి వివాహానికి కోట్లు ఖర్చు చేస్తున్న అంబానీ ధోరణి రెండు ప్రపంచాలను ప్రతిభింబిస్తుందని అలాంటి వేడుకలు చూస్తున్నపుడు ప్రజలలో ఆర్థిక అసమానతలకు సంబందించిన భావోద్వేగాలు ఉత్పన్నం కాక తప్పవని పాలస్తీనా పై ఇజ్రాయిల్‌లో జరుగుతున్న దాడుల్లో భయానక పరిస్తితులు నెలకొన్నాయని అనేక మంది ప్రజలు తమ ప్రాణాలు కోల్పోతున్నారు. ఇందులో మహిళలు చిన్నారులు ఉన్నారని ఆయన తెలిపారు. ఒక ప్రక్క ప్రజలు పడుతున్న ఇబ్బందులు మరోపక్క కోట్లాది రూపాయల ఖర్చుతో ఒక వ్యక్తి ఆయన కుటుంబానికి చెందిన సంతోషకరమైన వేడుక ప్రస్తుతం ఈ రెండు సందర్భాలు రెండు విభిన్న పరిస్తితులను ప్రతిబింబిస్తున్నాయని శ్రీనివాస్ అన్నారు. ఈ అసమానతలు తొలగిపోవాలంటే సమ సమాజ నిర్మాణం జరగాలని, సమ సమాజ నిర్మాణం జరగాలంటే జాతి సంపద అందరికి సమానంగా చేరాలని ఆయన ఆకాంక్షించారు.

పూజలు.. శ్రీ వట్టి కోట ఆల్వార్ స్వామి స్మారక నగర కేంద్ర గ్రంథాలయం లో వినాయక పూజలు ఘనంగా జరుగుతున్నాయి.హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పీ.పద్మజ ఈ కార్యక్రమం లో పసల్గొన్నారు. :ముషీరాబాద్ మేజర్ న్యూస్



# గణనాథుడి సేవలో మాజీ కార్పోరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, టంగుటూరి నాగరాజు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఏర్పాటు చేసిన గణపతి మండపాలను నిర్వాహకుల ఆహ్వానం మేరకు మాజీ కార్పోరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ టంగుటూరి నాగరాజులు సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు మాజీ కార్పోరేటర్ విఠల్‌రెడ్డి, నాగరాజులను శాలువాలతో సత్కరించారు. ఉత్సవాలను భక్తి శ్రద్దలతో ప్రశాంతంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా కొప్పుల విఠల్‌రెడ్డి నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటి మాజీ డైరె క్టర్ టంగుటూరి నాగరాజు, నరసింహగౌడ్, కాలనీ అధ్యక్షులు బొడిగ స్వామిగౌడ్, వెంకట్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి, ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ శ్రేణులు ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టి, రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు : కూన శ్రీశైలం గౌడ్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : కేసీఆర్, బిఆర్ఎస్ నాయకులు మళ్ళీ ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టి, రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే అరికపూడి గాంధీని బతకొచ్చినోడు అంటూ దుర్భాశ లాడటం సరైంది కాదన్నారు. గతంలో కేసీఆర్ ఆంధ్రకు వెళ్లి అప్పట్లో ఒక మంత్రి ఇంట్లో భోజనం చేసి అంతా కలిసి ఉండాలని చెప్పారని, మరి అలాంటి కౌశిక్ రెడ్డికి బిఆర్ఎస్ నాయకులు ఎందుకు మద్దతు ఇస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా నగర వాసులు గమనించాలని, బిఆర్ఎస్ నాయకుల అసలు రంగు బయటపడిందని, బిఆర్ఎస్ కు నిజంగా తెలంగాణ అంతా కలిసి ఉండాలని ఉంటె, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పంథా అందరూ కలిసి ఉండాలి అన్నదేనని తెలియజేశారు.

# నాటక పోటీలు...



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు సారథ్యంలో తెలంగాణభాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో యువకళావాహిని ఆధ్వర్యంలో డా.అక్కినేని నాగేశ్వరరావు శతజయంతిని రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నారు. డా.అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో 30వ ఉభయ తెలుగు రాష్ట్రస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు2024 రెండో రోజు ఘనంగా జరిగాయి. ఉన్నది ఒక్కటే జీవితం, విముక్తి, ఆలీతో సరదాగా-3 నాటికలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమ సారథులు వీరే-లంక లక్ష్మీనారాయణ, జి.మల్లికార్జునరావు, భాగి శివశంకరశాస్త్రి, బొప్పన నరసింహారావు, ఎంఎ హమీద్, డా.వీఆర్‌ఏ ప్రదీప్, ఎస్‌పి త్యాగరాజు, జీవీజీ శంకర్, అక్కినేని శ్రీధర్, సంజయ్‌భరద్వాజ్, పి.ఉమారాణి, డి.తిరుమలేశ్వరరావు, మహ్మద్ జానీభాషా, వి.సతీశ్‌బాబు, సంధ్యావర్షిణిలు ఈ కార్యక్రమాలను సమన్వయం చేసారు. వైకే నాగేశ్వరరావు యువకళావాహిని వ్యవస్థాపకులు సంస్మరణగా నివాళులు అర్పించారు.

# సామర్థ్యం అంచనా ప్రోత్సహకరంగా ఉండాలి

## మూల్యాంకన రూపకల్పన కార్యశాలలో ముఖ్య అతిథి డాక్టర్ లీనా






హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : విద్యార్థి సామర్థ్యాలను పరిశీలించే పద్ధతి, మూల్యాంకన విధానాలను వారిని ప్రోత్సహించి, మరింత వూనిక తో పనిచేసేలా ఉండాలని ఇఫ్లూ విశ్వవిద్యాలయం ,అఖిల భారత భాషోపాధ్యాయుల సంఘం డైరెక్టర్ డాక్టర్ లీనా ముఖోపాధ్యాయ స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్,హైదరాబాద్ ఆధ్వర్యంలో 'ప్రభావవంతం గా పరీక్ష పేపర్లు అభివృఎద్ధి చేయడం: బ్లూమ్ యొక్క వర్గీకరణ, మూల్యాంకన రూపకల్పనో అనే అంశంపై గురువారం నిర్వహించిన ఒకరోజు కార్యశాలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కంటెంట్ మూల్యాంకనం యొక్క క్లిష్టమైన అంశాల పై ప్రస్తుతం అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలు,సవాళ్లను పరిష్కరించేలా పలు సూచనలతో ఆమె ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. ప్రభావంతమైన కంటెంట్ ను అభివృఎద్ధి చేయడానికి సవరించిన బ్లూమ్ వర్గీకరణ, కాగ్నిషన్ పరికల్పన ఆవశ్యకతను ఆమె నొక్కి చెప్పారు.గుర్తుంచుకోవడం, అర్థం చేసుకోవడం, విశ్లేషించడం, మూల్యాంకనం చేయడం, సృఎజనాత్మకంగా వ్యవహరించడం వంటి ముఖ్య అంశాలపై ఆమె దృఎష్టి సారించారు. విద్యార్థి సామర్థ్యాన్ని మదింపు చేసేవారిగా ఉపాధ్యాయుల పాత్ర, అభ్యాస, ప్రక్రియలో విద్యార్థుల ఏకాగ్రతను పెంపొందించడంపై ఆమె ప్రసంగించారు. జీఎస్హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.సన్నీ జోస్ కార్యక్రమాన్ని ప్రారంభించి, ముఖ్య అతిథిని సత్కరించారు. అధ్యాపకులు తమ బోధనా పద్ధతులలో చేసుకోవాల్సిన మార్పులు, స్వీయ అంచనా ఆవశ్యకతను ఆయన నొక్కి చెబుతూ, ఈ కార్యశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆంగ్ల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ అమిత్ కుమార్, డాక్టర్ రూత్ జర్లోనూని హౌజెల్ ల సమన్వయం తో సాగిన ఈ కార్యశాల, అధ్యాపకుల వికాసానికి, విద్యాపద్ధతులను మెరుగుపరచుకోవడానికి, వృఎత్తిపర అభివృఎద్ధికి తోడ్పడింది.

**గీతమ్ లో ఘనంగా ఓనం ఉత్సవాలు ...** కేరళ వార్షిక సంబల, సాంస్కృఎతిక పండుగ ఓనంకు గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ వారు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా గీతం విద్యార్థులకు సెంట్రల్ లాన్లో సంప్రదాయ ఆటలు, శివాజీ ఆడిటోరియంలో సాంస్కృఎతిక ప్రదర్శనలతో పాటు వివిధ కార్యక్రమాలు: నిర్వహించారు.అందంగా అలంకరించిన వూల రంగోలి, శక్తివంతమైన కేరళ డ్రమ్ ప్రదర్శన (చెండా మేళం)లకు ఆకట్టుకునే సాంస్కృఎతిక ప్రదర్శనలు తోడె ఉత్సావాలకు మరింత శోభనిచ్చాయి, ఈ సందర్భంగా గీతం కేఫ్ లో పాయసం, ఇతర సంప్రదాయ కేరళ వంటకాలతో కూడిన ఓనం నేపథ్యంతో కూడిన ప్రత్యేక విందును కూడా ఏర్పాటు చేశారు .విద్యార్థులు కేరళ సంప్రదాయ వస్త్రధారణలో ఉత్సాహంగా ఆయా వేడుకలలో పాల్గొని, ఇదో మరువురాని రోజుగా చేశారు. ఈ కార్యక్రమం పలు నేపథ్యాల నుంచి వచ్చిన విద్యార్థులందరినీ ఒకచోట చేర్చి వారిలో ఐక్యతను పెంపొందించడం తో పాటు సాంస్కృఎతిక నైవుణ్యాలకు పదును పెట్టింది అనడంలో అతిశయోక్తి లేదు.

# కాళోజీ పురస్కారాలు ప్రదానం



తెలుగు భాషా చైతన్యసమితి ,పలుసాహితీసంస్థల ఆధ్వర్యలో రవీంద్రభారతిలో కాళోజి .జయంతి సభను నిర్వహించారు. కాళోజి పురస్కారాలను ప్రదానం చేసారు.-రామకృష్ణ చంద్రమౌళి,నారాయణస్వామి, కనకయ్య మల్లముల -కు కాళోజి పురస్కారాలను ప్రదానం చేసారు. డా.ఎన్.యాదగిరిరావు, గంటా మనోహర్‌రెడ్డి,నాళేశ్వరం శంకరం, తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. పి.బడేసాబ్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. డా.రాధాకుసుమ ఈ సందర్భంగా కవిసమ్మేళనం నిర్వహించారు.

-ముషీరాబాద్/ రవీంద్రభారతి, మేజర్‌న్యూస్

# ఎఫ్‌టిఎల్ పేరుతో ఇండ్ల కూల్చివేత తగదు

## ఎస్ఐఈటి హౌజింగ్ సొసైటీ




సోమాజిగూడ/మేజర్ న్యూస్: పదవీ విరమణ పొందాక వచ్చిన సొమ్ముతో అన్ని అనుమతులు పొంది నిర్మించుకున్న ఇండ్లను కళ్ళముందే అధికారులు కూల్చేస్తున్నారని తమను ఆదుకోవాలని స్మాల్ ఇండస్ట్రీస్ ఎక్స్ టెన్షన్ ట్రైనింగ్ యూనిట్ (ఎస్ ఐ ఈ టి) ఎంప్లాయిస్ కో ఆపరేట్స్ హౌజింగ్ సొసైటీ ప్లాట్ల యజమానులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సొసైటీ ప్రతినిధులు చుక్క కొండయ్య, సదానందం, కొండయ్య మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కి చెందిన ప్రభుత్వ శాఖల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన 236 మంది సున్నం చెరువు సమీపంలో 1993 లో ప్లాట్లను కొనుగోలు చేశామని, అప్పుడు తాము కొన్న స్థలం ఎఫ్ టి ఎల్ పరిధిలో లేదని అధికారులు అనుమతిని ఇచ్చారని, 2013-14 కాలంలో బౌండరీలు మార్చారని దీనిపై ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా బౌండరీలను ఫిక్స్ చేయలేదన్నారు.సున్నం చెరువు తమ ఇండ్లకు చాలా దూరంలో ఉన్నా మా ఇండ్లను కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రీ సర్వేలు నిర్వహించి తమను ఆదుకోవాలని కోరారు.ప్రభుత్వం తమకు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే ఇలా ఎలా కులగొడతారని ప్రశ్నించారు. తాము అన్ని అనుమతుల ను పొందిన తరువాత మాత్రమే ఇంటి నిర్మాణాలను చేపట్టామని , కానీ ఇప్పుడు ప్రభుత్వం ఏ ప్రాతిపదికన తమ ఇళ్లను కూలగొడతారని ప్రశ్నించారు. తాము ప్రభుత్వం చేసిన చర్యల ద్వారా ఒక్క సారి గా రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ,ఇప్పుడు తమకు ఎవరు న్యాయం చేస్తారని ప్రభుత్వం పై మండి పడ్డారు.

# జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల ముందు ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

- రెండు నెలలుగా తరుచు ప్రమాదాలు
- పట్టించుకోని కమిషనర్, కార్పోరేటర్
- మండిపడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని 10వ డివిజన్ ప్రభుత్వ పాఠశాల రోడ్‌మధ్యలో ఉన్న మ్యాన్‌హోల్ గుంత ప్రమాదకరంగా మారింది. నాలుగు రోడ్ల మధ్యలో మ్యాన్‌హోల్ తెరిచి ఉండడంతో వాహనాలు, పాదాచారులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు కూడా ఈగుంతలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. అయిన కార్పోరేషన్ కమిషనర్, సంబధిత అధికారులు గానీ మేయర్ గాని, స్థానిక కార్పోరేటర్ గండి రాంచందర్ లకు తెలిపిన పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదాలు జరగకుండా చూడాలని చెప్పిన పరిష్కరిస్తలేరని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు మండిపడుతున్నారు. జవహర్‌నగర్ కార్పోరేషన్ కార్యలయం వద్ద బస్ స్టాండ్ పక్కన అంబేద్కర్ విగ్రహం వెనకాల ప్రభుత్వ పాఠశాల ఉంది. అక్కడి నుంచే పాఠశాలకు వెళ్లే విద్యార్థులతో పాటు అనునిత్యం సంతోష్‌నగర్, సుక్కమ్మబస్తీ, తదితర ప్రాంతాల వారు ఆవీధిగుండా ప్రయాణం చేస్తూ ఉంటారు. 10వ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాల ప్రధానగేటు ఎదురుగా సంతోష్ నగర్‌కు వెళ్లే నాలుగు రోడ్ల సర్కిల్ మధ్య కూడలిలో ఓమ్యాన్‌హోల్ గత రెండు నెలలు క్రితం పూర్తిగా పగిలి నోరు తెరిచి ప్రమాకరంగా మారింది. దీంతో వాహనదారులు, పాదాచారులు, చిన్నారులు రోజు ఈగుంతలో పడి గాయాలపాలవుతున్నారు. ఇప్పటికైనా కమిషనర్, స్థానిక కార్పోరేటర్ స్పందించి మ్యాన్‌హోల్‌పై మూతను ఎర్పాటు చేయాలని 10వ డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

# గవర్నమెంట్ స్కూల్‌కు ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరిన బిజెపి శ్రేణులు





దుండిగల్ మేజర్ న్యూస్ : బౌరంపేట్ గవర్నమెంట్ స్కూల్ కి ప్రభుత్వ స్థలం కేటాయించాలని, ప్రస్తుతం ఉన్న అర్థ ఎకరంలో ఉన్న స్కూలు సరిపోవడం లేదని గురువారం బిజెపి శ్రేణులు అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డిను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు మాట్లాడుతూ బౌరంపేట్ గవర్నమెంట్ స్కూల్ లో వసతులు కూడా లేవని, 800 మంది విద్యార్థుల స్కూలుకి ప్రస్తుతం ఉన్న స్కూలు బిల్డింగు, ప్లేగ్రౌండ్ సరిపోవడం లేదన్నారు. బౌరంపేటలో ప్రభుత్వ స్థలంలో రెండు ఎకరాల నందు స్కూలు ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించాలని కోరారు. ఇందుకు అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించడమే కాకుండా డిఈవో కలిసి మరొక లెటర్ ఇస్తే తప్పకుండా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పీసరి కృఎష్ణారెడ్డి, ఆకుల సతీష్, గోనె మల్లారెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి అరుణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడి నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించిన కార్పొరేటర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ 191ఎన్టీఆర్ నగర్ లో త్రి గల్లీ కమిటీ వారి వినాయకుడి నిమజ్జన శోభయాత్రను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ శోభాయాత్రకు కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి గణపతి శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ స్వామి వారినీ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కృఎష్ణ, త్రి గల్లీ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కస్టమర్లను కోసం ముత్యాల నగరిలో ఒక ప్రత్యేక వేడుకను నిర్వహించిన మిఆ బై తనిష్క్



హైదరాబాద్: మేజర్ న్యూస్ :భారతదేశంలో ఎక్కువమంది అభిమానించే ఫైన్ జ్యువెలరీ బ్రాండ్లలో ఒకటైన, మిఆ బై తనిష్క్, హైదరాబాద్, జూబ్లీహిల్స్లోని జోరా బార్ అండ్ కిచెన్లో ప్రత్యేకమైన వేడుకను నిర్వహించింది. మిఆ బై తనిష్క్ నేషనల్ సేల్స్ అండ్ రిటైల్ హెడ్ రాజీవ్ సి మీనన్ సమక్షంలో బ్రాండ్ పై అమిత విశ్వాసం కలిగిన కస్టమర్ లు హాజరైన ఈ కార్యక్రమం , హైదరాబాద్ నగరంలో తమ ప్రతిష్టాత్మకమైన కస్టమర్లను వేడుక చేయటానికి బ్రాండ్ యొక్క నిబద్ధతను వెల్లడి చేసింది. బ్రాండ్ యొక్క లక్ష్యంతో సమానంగా ఉన్న కాస్మోపాలిటన్ ప్రొఫైల్తో పాటు, భారీ స్థాయి జెన్ జెడ్ మరియు మిలీనియల్ కస్టమర్ బేస్ కలిగిన హైదరాబాద్ , మిఆ బై తనిష్క్ కు ఒక ముఖ్యమైన మార్కెట్. ఆధునికత మరియు సంప్రదాయాల సమ్మేళనంగా , ప్రధాన సాంకేతికత మరియు కన్సల్టింగ్ హబ్గా నగరం యొక్క హోదాతో కలిపి, దక్షిణ భారతదేశంలో మిఆ యొక్క వ్యూహాత్మక విస్తరణలో ఇది ఒక ముఖ్యమైన భాగం.

బతుకమ్మ, దసరా మరియు దీపావళి వంటి వేడుకలతో సహా పండుగల సీజన్ సమీపిస్తున్నందున, మిఆ బై తనిష్క్ ఆకర్షణీయమైన మరియు ట్రెండీ ఆభరణాలతో కస్టమర్లు పండుగ స్ఫూర్తిని పొందేందుకు సహాయం చేస్తోంది. హైదరాబాద్ వినియోగదారులు మాడ్యులర్ మరియు లైట్ వెయిట్ డిజైన్ల వైపు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు, ఇవి సొగసైన ఇంకా రోజువారీ ధరించే ఆభరణాల కోసం నగరవాసుల అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతలను ప్రతిబింబిస్తూనే ఫ్లెక్సిబిలిటీని అందిస్తాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ధరించిన ఆభరణాల విస్తృత సమ్మేళనం , పండుగ సందర్భాలు, రోజువారీ ధారణ, రెండింటికీ తగిన రీతిలో వుండే విభిన్నమైన ఆభరణాలతో కస్టమర్ల అవసరాలను తీర్చటానికి బ్రాండ్ యొక్క సంసిద్ధతను ప్రతిబింబిస్తుంది.

ఈ కార్యక్రమంలో మిఆ బై తనిష్క్ నేషనల్ సేల్స్ అండ్ రిటైల్ హెడ్ శ్రీ రాజీవ్ సి మీనన్ మాట్లాడుతూ మిఆ బై తనిష్క్ కు కీలకమైన మార్కెట్ అయిన హైదరాబాద్లో ఈ కార్యక్రమంను నిర్వహించడం మాకు చాలా ఆనందంగా ఉంది. మేము చేసే ప్రతి పనికి మా కస్టమర్లు కీలకంగా ఉంటారు హైదరాబాద్లోని మిఆ కస్టమర్లు, మిఆ కమ్యూనిటీలోని ఇతరులతో పాటు మిఅ యొక్క తాజా కలెక్షన్లను ప్రత్యక్షంగా వీక్షించటానికి ఈ సాయంత్రం ఏకీకృత కేంద్రంగా పనిచేసింది. కస్టమర్లు మిఆ యొక్క ఆభరణాలను అలంకరించుకున్నారు మరియు మిఆ మహిళల నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబించేలా – నమ్మకంగా, స్టైలిష్గా మరియు తమ మూలాల గురించి గర్వంగా ఉంటూ ర్యాంప్పై నడిచారు. సంవత్సరాలుగా, బ్రాండ్ యొక్క డిజైన్ భాష స్వతంత్ర మరియు స్వీయ–వ్యక్తీకరణ కలిగిన యువతుల కోసం విస్తరించింది. వినియోగదారులు బ్రాండ్ డిజైన్ ఫిలాసఫీకి కేంద్రంగా ఉన్నారు. మినిమల్ నుండి గ్లామరస్ వరకు, జ్యామెట్రిక్ నుండి మరింత ఫ్లూయిడ్ డిజైన్ల వరకు వినియోగదారుల కోసం అనేక రకాల డిజైన్లు ప్రదర్శించారు.

# గణేష్ నిమజ్జనం–మిలాద్ ఉన్ నబీ ఊరేగింపుపై పలువురు ప్రముఖులతో టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్లో ప్రత్యేక సమావేశం

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రాబోవు వినాయక నిమజ్జనం,మిలాద్ ఉన్ నబీ పండుగలను పురస్కరించుకుని,ఈ ఊరేగింపులో ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండ ఉండేందుకుగాను గురువారం టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్లో పలువురు మత పెద్దలతో,వివిధ సంఘాల,మండపాల నిర్వాహకులు,మజీద్ కమిటీలతో కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి. మహ్మద్ మునవర్ పర్యవేక్షణలో ప్రత్యేక సమావేశం జరిగింది. మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపును వినాయక నిమజ్జనం నేపథ్యంలో ఈనెల 19వ తేదికి వాయిదాకు సమ్మతించిన ముస్లీం మత పెద్దలకు ప్రత్యేకంగా ఏ.సి.పి.,ఇన్ స్పెక్టర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశం టప్పాచబుత్ర ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో జరిగింది.



# ఇట్లు మీ నాయన లఘు చిత్రం ప్రదర్శన నేడు..

ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :

ఇట్లు మీ నాయన షార్ట్ ఫిల్మ్ ప్రదర్శన నేడు రవీంద్ర భారతి లో నిర్వహిస్తున్నారు.క థ ఇలావుంది. కొడుకే తన సర్వస్వం ప్రాణానికి ప్రాణంగా ప్రేమించే ఓ తండ్రి తన కొడుకు కోసం అహర్నిశలు కష్టపడి, పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు చెప్పించి ప్రయోజకుడని చేయాలని ఎంతో తాపత్రపడతాడు, కానీ ఆ కొడుకు జడితిరుగుళ్ళకు అలవాటై వ్యసనాలకు బానిసై అంతగా ప్రేమించే తన తండ్రిని చీత్కరించుకొని, ముసలోడని, కుంటోడని, పనికిమాలినోడని దూషిస్తూ ఉంటాడు, చదువుని నిర్లక్ష్యం చేస్తూ, స్నేహితులతో, విందు, వినోదాలు, తాగుడికి బానిస అవుతాడు,

ఇదే క్రమంలో నిర్లక్ష్యం గా బైక్ నడువుతూ యాక్సిడెంట్ కి గురవుతాడు.

తన డబ్బుతో తాగి,తందనాలు ఆడిన తన మిత్రులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న కొడుకుని పట్టించుకోకుండా పోతారు.అలాంటి విషమ పరిస్థితుల్లో తన ప్రాణాలకు తెగించి తన రక్తం ఇచ్చి కొడుకును కాపాడుకోవడానికి ఆ తండ్రి పడే తపన ఉద్వేగాన్ని రికెత్తించి, హృా ఎదయాన్ని కదిలించే సన్నివేశాలు తప్పక కంటినీరు తెప్పిస్తుంది.కళారత్న కసుకుర్తి కృాఎష్ణయ్య తన స్వీయ రచనలో రూపుదిద్దుకున్న ఈ లఘు చిత్రము లో తండ్రి పాత్రలో అద్భుతముగా నటిస్తూ, నిర్మాత, దర్శకుడు గ బాధ్యతలు వహించి ఓ మంచి చిత్రానికి శ్రీకారం చుట్టారు.అలాగే కొడుకు పాత్రలో సూర్య దివాకర్ చక్కగా ఒదిగిపోయాడు నేటి యువతకు తండ్రి కొడుకుల ప్రేమ ఎలా ఉండాలో తెలియజేసిన చిత్రం ఇట్లు మీ నాయన ఈ చిత్రంలో నటించిన తారాగణం కళారత్నకే కృాఎష్ణయ్య సూర్య దివాకర్ అనిత కియాన్స్ చైల్డ్ ఆర్టిస్ట్ దాసరి గంగ వాసు అంజిబాబు జివి రత్నాకర్ ప్రదీప్ తదితరులు నటించగా ఈ చిత్రానికి కెమెరా కే శివరామరెడ్డి మ్యూజిక్ నరేన్ ఎడిటర్ శ్రీనివాస్ అండ్ సుభాన్ సాంకేతిక విభాగంలో పని చేశారు.

# వేధింపులు తట్టుకులేక యువకుడు ఆత్మహత్య

కందుకూరు, మేజర్న్యూస్ ( సెప్టెంబర్ 12):

అత్యంత చనువుగా మారిన స్నేహం మనస్పర్ధలతో యువకుడి ఆత్మహత్యకు దారితీసింది. మృతుడి సోదరుని ఫిర్యాదు మేరకు సీఐ కె.సీతారాం తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు మండలం మురళినగర్ గ్రామానికి చెందిన ముడావత్ పురందాస్ (32) అవివాహితుడు. అదే గ్రామానికి చెందిన వివాహం అయిన ముడావత్ కవితతో పరిచయం, కాస్తా చనువు పెరిగి ఒకరికొరకు ఇష్ట పడ్డారు. అయితే కొన్ని కారణాలతో ఇద్దరి మధ్య మనస్పర్ధలు రావడంతో గొడవలు జరిగాయి. ఈ క్రమంలో 7 వ తేది శనివారం వినాయక చవితి రోజున మృతుడు అన్న శంకర్కు కవిత పోన్ చేసి మీ తమ్ముడు నా గురించి గ్రామంలో తప్పుగా చెపుతూ బదునాం చేస్తున్నాడని, నీవు నీ తమ్ముని తీసుకుని రాకుంటే మీ ఇంటి ముందు నా పిల్లలతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించింది. ఇట్టి విషయంపై శంకర్ తన తమ్ముడి పోన్ చేసి అడగగా అలాంటిది ఏమి లేదని తెలిపాడు. గ్రామంలో వినాయకుని దగ్గర కూర్చుని కొంత సేపటికి అందాజ రాత్రి 9:30 గంటల సమయంలో పురందాస్ అన్న శంకర్కు వాట్సప్లో అన్న నేను పురుగుల మందుతాగి చనిపోతున్న నా చావుకు కవిత, కాట్రావత్ కిరణ్, గురుసింగ్లు కారణం అని మేసేజ్ పంపించాడు. హుటాహుటి శంకర్ పొలం వద్దకు వెళ్ళి చూడగా అప్పటికే పురుగుల మందు తాగినట్లు గుర్తించడంతో వెంటనే చికిత్స కోసం ఓవైసి ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్యం విషమించడంతో మెరుగైనా చికిత్సకోసం తరలించామని మృతుడు అన్న శంకర్ తెలిపినట్లు సీఐ పేర్కొన్నారు. అయితే బుధవారం రాత్రి 8:30 గంటలకు చికిత్స పొందుతూ మరణంచినట్లు తెలిపారు. ఇట్టి విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# బీజేఎంసీలో శ్రీ జ్ఞాన స్వరూప భజన మండలి ఆధ్వర్యంలో భక్తి గీతాల ఆలాపన

గండిపేట్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 12) :

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బండ్లగూడ ప్రాంతంలో త్రిశూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధుని మండపంలో బుధవారం కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భాగంగా శ్రీ జ్ఞాన స్వరూప భజన మండలి బృందం భక్తి గీతాలను ఆలపించారు. వారి గాత్రంతో భక్తులను మంత్రముగ్దులను చేశారు.

# అంబర్పేట్ పోలీస్ ట్రైనీ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన పి.టి.సి. ఎస్.పి.మధుకర్ స్వామి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃఅంబర్పేట్లోని పోలీస్ ట్రైనీ విద్యార్థులకు గురువారం అంబర్పేట్ పి.టి.సి. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మధుకర్ స్వామి ప్రత్యేకంగాహెల్మేట్లేని ప్రయాణం అండ్ సిగ్నల్ జంపింగ్వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా పోలీస్ ట్రైనీ విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తగిన అవగాహన కల్పించారు. అనంతరం మధుకర్స్వామి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యతఅని, అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఏక్కువగా యువత ఓవర్ స్పీడ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,సెల్ఫోన్ డ్రైవింగ్చేస్తూ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారని ఆయన చెప్పారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే,జరిమానా,మూడు నెలల జైలు శిక్షనుకూడ విధిస్తారని,ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడుతప్పని సరిగ్గా హెల్మేట్ ధరించాలని,వాహనం వెనుక కూర్చొన్న వ్యక్తికూడ హెల్మేట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ ట్రాఫిక్ ఇనిస్టిట్యూట్ ట్రైనింగ్ ఏ.సి.పి. జి. శంకర్కూడ పాల్గొని ట్రైనీ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది పోలీస్ ట్రైనీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.జి. వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అస్కాని మారుతి సాగర్ దంపతులు





నిజాంపేట్ మేజర్ న్యూస్ :గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేటలోని జర్నలిస్టు కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడి చెంత కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అస్కాని మారుతి సాగర్, మాధవి దంపతులు ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ముచ్చర్ల లాలయ్య, కొలిపాక వెంకట్, జగదీష్ గుప్త, దేవేందర్ గుప్త, సుధాకర్ రెడ్డి, మణికంఠ, మారుతి కుమార్, కృాఎష్ణారావు, మల్లికార్జున్, రాము యాదవ్, మహేష్, లక్ష్మణ్, జీతయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నామాలగుండు గణేష్ నవరాత్రి పూజలందుకుంటున్న విఘ్నేశ్వరుడు.